ANDHRA JYOTI, Vijayawada. Regd No. 375 ★★★ Telephone: 1343.

చందారేట్లు

	సాధారణ రేట్లు	రాయితీ రేట్లు
	రూ. న.పై.	రూ. న.పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మనీ ఆర్డరు చిరునామా:
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

స్టార్ (పిబర్డ్ మేక్)
100% టెరిలిన్ షర్టులు
అభిమాన చిహ్నాలు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ విజయవాడ 2

సంపుటి 4 :: సంచిక 19 | విజయవాడ, జులై 19, 1963 శుక్రవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలపై తీరిగి చర్చలు

కేంద్ర హోం మంత్రి శ్రీ శాస్త్రి ఆహ్వానంపై ఢిల్లీకి శ్రీ బ్రహ్మయ్య, శ్రీ వి.బి. రాజుగార్ల పయనం

కొత్త జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించాలని తాను కోరనున్నట్టు పి. సి. సి. అధ్యక్షుని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 18—

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్‌లోని విభేదాలను గురించి చర్చించడానికై కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఆహ్వానంపై పి సి సి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రతికూలవర్గం నాయకుడు శ్రీ వి బి రాజుగారలు నేటి రాత్రి బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు

డాక్టర్ కె. ఎల్. రావు

ఈ నెల 21 వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకొనగలరు

దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ రజతోత్సవాల సందర్భంగా కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి కూడా ఆదేరోజున హైదరాబాద్ వస్తున్నారు

ఇటీవల ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలను పరిష్కరించడానికి శ్రీ శాస్త్రికి అధికార మివ్వబడింది

రాష్ట్రంలో కాంగ్రెస్ సంస్థ ఎన్నికలు స్వేచ్ఛగాను, న్యాయసమ్మతంగాను, జరగడానికి వీలుగా ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాదవ్ నియమించిన జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లను మార్చడం అవసరమని ప్రదేశ్ కాంగ్రెస్‌లోని అధికారవర్గం వారు అధిష్ఠాన వర్గానికి, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి విజ్ఞప్తి చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించడంలో శ్రీ జాదవ్ గుర్తించిన పద్ధతులు వేటిని అనుసరించలేదు అధికారవర్గం అరోపించింది

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం విషయంలో తాము సూచించిన నాలుగు మార్గాలలో దేనిని శ్రీ జాదవ్ అమోదించలేదు కూడా అధికారవర్గం ఫిర్యాదు చేసింది

ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించే సందర్భాలలో శ్రీ జాదవ్ ఆయా ప్రదేశ్ కాంగ్రెస్ సంస్థలను కూడా సంప్రతించలేదని వీరన్నారు

ఈ పరిస్థితుల దృష్ట్యా ఎన్నికలు న్యాయసమ్మతంగా జరగవేమోనన్న సందేహాన్ని అధికారవర్గం వెలిబుచ్చుతూ ఇప్పటి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల తొలగింపు నివారించాలని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని కోరింది

ఎన్నికలను పర్యవేక్షించి వివాదాలను అక్కడికక్కడే పరిష్కరించడం కోసమై శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి తన ప్రతినిధి నెవరినైనా పంపాలనికూడా అధికారవర్గం అభ్యర్థించింది

ఢిల్లీలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రితో సమావేశమైనప్పుడు ఈ రెండు అంశాలు ప్రముఖంగా చర్చకు రాగలవని తెలుస్తున్నది

ఈ రెండు అంశాలపైన లోగడ వ్యక్తం చేసిన వైఖరిని తాను పునరుద్ఘాటించగలనని, కొత్త జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించాలని కోరగలనని శ్రీ బ్రహ్మయ్య తెలిపారు.

అధికారవర్గం ప్రతినిధి ఒకరు ఎత్రికలవారితో ప్రసంగిస్తూ ఆంధ్రలోని వ్యవహారాలకు సంబంధించినంత వరకు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి పూర్తి అధికార మున్నదన్నారు

ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ నియమించిన వారిని శ్రీ శాస్త్రి మార్చవచ్చునని కూడా ఆయన అన్నారు

అధికార వర్గం వారు తీసుకున్న వైఖరిని సరించి ఎన్నికలనిమిత్తం ప్రస్తుతం ఢిల్లీలో వున్న రాష్ట్ర ప్రజారోగ్య మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి హోం మంత్రి శ్రీ శాస్త్రి ఇతరులను కలుసుకొన్నట్టు తెలియవచ్చింది.

ప్రతి క్షణమూ అమూల్యమైనది పట్టుదలతో పనిచేయండి

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం నిలుపుదలకు మహారాష్ట్ర విఫలయత్నం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జులై 18—

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేబట్టకుండా నిరోధించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం తుది ప్రయత్నంచేసి విఫలమైనదని నే డిక్కడ అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చింది

శ్రీశైలం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రధాని నెహ్రూను కోరినప్పుడు, ప్రాజెక్టు నిర్మాణం వల్ల తమ అభ్యంతరాన్ని తెలుపుకూ మహారాష్ట్ర ప్రభుత్వం ప్రధానికి సుదీర్ఘమైన లేఖను వ్రాసినదట. కాని శ్రీ నెహ్రూ

సినో-సోవియెట్ చర్చలు

కొనసాగగలవని వార్త

మాస్కో జులై 18— చైనా రష్యా ప్రతినిధుల మధ్య మళ్ళీ చర్చలు జరిగినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది

ఈ ప్రతినిధుల సిద్ధాంత సమస్యలపై చర్చలు ప్రారంభించి ఎన్నటికి పదమూడు రోజులైనది

ఈ చర్చలు మరి కొద్దిరోజులు మాత్రమే జరుగగలవని కొంత మంది పరిశీలకులు భావించగా సోవియట్ వర్గాలవారు ఈ చర్చలు ఇంకా కొనసాగవచ్చునని తెలియజేశారు

రాష్ట్రంలో సహకార రంగం అభివృద్ధికి మూడుకోట్లు పెట్టుబడి

నిర్బంధ పొదుపు పథకం ద్వారా వచ్చే సొమ్మునుంచి కేటాయించాలని యోచిస్తున్నట్టు ఆర్థిక మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జులై 18—

గ్రామీణ ప్రాంతాలలో నిర్బంధ పొదుపు పథకంద్వారా సేకరించే మూడుకోట్ల రూపాయలను సహకార రంగంలో పెట్టుబడి పెట్టడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది

ఆర్థిక మంత్రి శ్రీ కామ బ్రహ్మానంద రెడ్డి నేడీ విషయాన్ని విలేకరులకు తెలియజేస్తూ రాష్ట్రంలోని సహకార సంస్థలు ఈ మొత్తానికి నాలుగు రెట్ల మొత్తాన్ని రిజర్వ్ బ్యాంకు నుంచి ఋణంగా పొందగలవని దానివి

జులై 24 వ తేదీన ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నందువల్ల మహారాష్ట్ర విరసనను అయన త్రోసిపుచ్చి వుంటారని ఇక్కడ అభిప్రాయ పడుతున్నారు

అయితే కేంద్రం ఇంతవరకు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో పూర్తి అనుమతినివ్వలేదు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అంకనాలను కూడా అది అమోదించలేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సొంతంగా చేపట్టే ప్రాజెక్టులో శ్రీశైలమే మొదటిది మాదిరి, ఎగువనున్నే. తుంగభద్ర ప్రాజెక్టుల నిర్మాణాన్ని పొరుగు రాష్ట్రాల సహకారంతో చేపట్టడం జరిగింది.

కొట్టాయంలోని విద్యార్థులు పికెటింగ్ మూలంగా జులై 17 వ తేదీన అక్కడి ప్రయివేటు బస్సులన్నీ నిలిచి పోయినవి

జులై 21 వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకొనగలరు

దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ రజతోత్సవాల సందర్భంగా కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి కూడా ఆదేరోజున హైదరాబాద్ వస్తున్నారు

ఇటీవల ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలను పరిష్కరించడానికి శ్రీ శాస్త్రికి అధికార మివ్వబడింది

రాష్ట్రంలో కాంగ్రెస్ సంస్థ ఎన్నికలు స్వేచ్ఛగాను, న్యాయసమ్మతంగాను, జరగడానికి వీలుగా ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాదవ్ నియమించిన జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లను మార్చడం అవసరమని ప్రదేశ్ కాంగ్రెస్‌లోని అధికారవర్గం వారు అధిష్ఠాన వర్గానికి, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి విజ్ఞప్తి చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించడంలో శ్రీ జాదవ్ గుర్తించిన పద్ధతులు వేటిని అనుసరించలేదు అధికారవర్గం ఆరోపించింది

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం విషయంలో తాము సూచించిన నాలుగు మార్గాలలో దేనిని శ్రీ జాదవ్ అమోదించలేదు కూడా అధికారవర్గం ఫిర్యాదు చేసింది

ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించే సందర్భాలలో శ్రీ జాదవ్ ఆయా ప్రదేశ్ కాంగ్రెస్ సంస్థలను కూడా సంప్రతించలేదని వీరన్నారు

ఈ పరిస్థితుల దృష్ట్యా ఎన్నికలు న్యాయసమ్మతంగా జరగవేమోనన్న సందేహాన్ని అధికారవర్గం వెలిబుచ్చుతూ ఇప్పటి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల తొలగింపు నివారించాలని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని కోరింది

ఎన్నికలను పర్యవేక్షించి వివాదాలను అక్కడికక్కడే పరిష్కరించడం కోసమై శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి తన ప్రతినిధి

భూటాన్-టిబెట్ సరిహద్దు పరిస్థితి

ప్రశాంతంగా వున్నట్టు వివరణ

గాంగ్‌టక్, జులై 18 — భూటాన్-టిబెట్ సరిహద్దు ప్రాంతంలో పరిస్థితి ప్రశాంతంగా వున్నదని భూటాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న తెలిపారు

పత్రికా ప్రతినిధులతో ఆయన ప్రభుత్వం గిస్తూ అభివృద్ధి కార్యక్రమాలపాటు విస్తృత పథకం ప్రకారం కొనసాగుతున్న వన్నారు

ఇండియా ప్రభుత్వంతో వివిధ విషయాలపై చర్చలు సాగినవే బిమి త్తం భూటాన్ ప్రధాని జిగ్మిదోర్జి ఈ నెలాఖరు ప్రాంతంలో ఢిల్లీ వెళ్ళనున్నట్టు కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

భూటాన్ ప్రభుత్వానికి సలహాదారుగా నియమించబడిన శ్రీ ఎస్ కె దుస్తుఘేజీ త్వరలో తన పదవిని స్వీకరించగలరని భావిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

ఒక ప్రశ్నకు ఆ ప్రతినిధి జవాబు యిస్తూ తమకు సలహాదారు అవసరమని భూటాన్ కోరినదని, భారత ప్రభుత్వం తమకు తమగా ఇలా నియమించినట్టు చెప్పడము పొరపాటని అన్నారు

ఇండియాకు ఆయుధ సామగ్రి కొనుగోలుపై మాస్కోలో చర్చలు

మాస్కో, జులై 18 —

ఇండియాకు అవసరమైన రక్షణ సామగ్రి కొనుగోలుపై భారత ఆర్థిక, రక్షణ సమన్వయ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం ఇక్కడి అధికారులతో నిన్న చర్చలు ప్రారంభించారు.

శ్రీ భూతలింగం ప్రతినిధివర్గం మొన్న మాస్కో చేరుకున్నది.

ఈ ప్రతినిధివర్గం నిన్న ఉదయం ఇక్కడి విదేశ ఆర్థిక సంబంధాల కమిటీ ఉపాధ్యక్షుడు కర్ల్ జనరల్ జి ఎస్ పాలోంచీ ప్రభృతులతో ప్రాథమిక సమావేశం జరిపింది. ఈ సమావేశంలో మాస్కోలో భారత రాయబారి శ్రీ టి. ఎన్ కౌల్ కూడా పాల్గొన్నారు

నిన్న మధ్యాహ్నం కూడా భారత సోవియెట్ ప్రతినిధులు సమావేశమై సాంకేతిక విషయాలను గురించి చర్చించారు

మిగిలిన కాలంలో వివిధ అధికారులతో కూడా ఉన్నతోద్యోగులతో చర్చలు వున్నాయి.

భారత ప్రతినిధివర్గం సభ్యులు వేర్వేరు సమావేశాలు జరిపి ఆయుధాల కొనుగోలు విషయంలో వివిధ సమస్యలపై చర్చలు జరుపుతారు.

ఈ చర్చలు పది రోజుల పరకు కొనసాగవచ్చునని భావిస్తున్నారు. ఈ సందర్భంలోనే భారత ప్రతినిధి వర్గం రష్యాలోని అనేక కేంద్రాలను సందర్శిస్తుంది వీరు ఇక్కడి సాంస్కృతిక కేంద్రాలను కూడా సందర్శిస్తారు.

పదకొండు మంది సభ్యులుగల భారత ప్రతినిధివర్గంలో వైమానిక పదాతి దళాలకు చెందిన అధికారులు రక్షణ మంత్రిత్వశాఖ ఉన్నతోద్యోగులు వున్నారు.



1963 జులై 19 శుక్రవారం
శ్రీశోభకృతునామసంవత్సర
ఆషాఢ బహుళ త్రయోదశి
త్రయోదశి : ఉ॥ 6 62
చతుర్దశి : తె॥ 3-57
ఆర్ద్ర : రా॥ 1-56
వర్జ్యం: మ॥ 11-11నుంచి 12-42వరకు
1963 జులై 20 శనివారం
శ్రీశోభకృతునామ సంవత్సర
ఆషాఢ అమావాస్య
అమావాస్య : రా॥ 2-12
పునర్వసు : రా॥ 12-57
వర్జ్యం: మ॥ 1-27 నుంచి 2-59 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

శ్రీ జయప్రకాశ్ అభిప్రాయాలు

సేనాముఖంలో నిలవాలని కొందరు కోరుకొంటారు—సేన ఏ దిక్కుకు పురోగమించినా సరే!

మౌలికంగా ప్రసంగించాలని కొందరు ఉబలాట పడతారు—తాము వెల్లడించే భావాలు పరిశీలనకు నిలవకపోయినా సరే!

ఈ విధమైన మనస్తత్వం వల్లనే శ్రీ జయప్రకాశ్ నారాయణ్ భారత జాతీయజీవితంలో తాను నిర్వహించదగు ప్రధాన పాత్రను నిర్వహించ లేక పోతున్నా రేమోనని తరచు తోస్తూ వుంటుంది. ఆయన విద్యాధికుడు, దేశభక్తుడు; త్యాగశీలి, పవిత్రచరిత్రుడు. స్వాతంత్ర్యోద్యమాలలో ఆయన ప్రముఖపాత్ర వహించారు. స్వతంత్ర భారతంలో కూడా ప్రముఖ పాత్రనే వహించవలసిం ది. ఆ విధంగా జరగక పోవడం ఆయన దృష్టినుంచే కాక దేశం దృష్టినుంచి కూడా ఎంతో శోచనీయం

ఈ మధ్యకాలంలో ఏమి జరిగినా కనీసం ప్రస్తుతపు అత్యయిక పరిస్థితిలోనైనా శ్రీ జయప్రకాశ్ తన "మౌలికాభిప్రాయాలకే ప్రాధాన్యమిస్తున్నారనడానికి మొన్న గయ సమీపంలో ఆయన చేసిన ప్రసంగమే నిదర్శనం. దీనిలో ఆయన ఈ కింది రెండు ప్రధానాభిప్రాయాలను వెల్లడించారు

(1) సైనిక పాటవాన్ని పెంచుకొనడానికి ప్రస్తుతం మనం చేస్తున్న ప్రయత్నాల ద్వారా మన ఆలీనవిధానానికి విఘాతం వాటిల్లుతుంది.

(2) మన ఆలీన విధానాన్ని కాపాడుకోవాలంటే అహింసాయుత పద్ధతులద్వారానే చైనా దురాక్రమణ యత్నాలను మనం ప్రతిఘటించాలి.

అగ్రరాజ్య కూటాలలో ఒకదానినుంచే మనం ఆయుధ సహాయాన్ని స్వీకరించడం లేదు. ఎవరినుంచి. ఎంతగా వచ్చినా, దాన్ని మనం ఆహ్వానిస్తున్నాము, అయినప్పుడు ఆయుధ సహాయ స్వీకరణ మన ఆలీన విధానానికి ఏ విధంగా విఘాతం కలిగిస్తుంది?

రెండు కూటాలనుంచి సమానంగా మనం ఆయుధ సహాయాన్ని కోరుతున్న సంగతిని శ్రీ జయప్రకాశ్ సయితం కాదనలేదు. అయితే, రష్యా నుంచి మనకు నామమాత్రంగా తప్ప సహాయం లభించడట చైనా, రష్యాలమధ్య విభేదాలు ప్రస్తుతం అతి తీవ్రంగా వున్నా, పెద్ద మొత్తపు రష్యా మనకు తోడ్పడగలదని భావించరాదట. వాదంకోసం ఈ విషయాలు నిజమని అంగీకరించినా, మన ఆలీన విధానానికి దెబ్బ ఎందుకు తగలాలి? సోవియెట్ యూనియన్‌నుంచి మనకు చివరికి ఒకే ఒక విమానం లభించినా, దాని తాత్పర్యం మన ఆలీన విధానాన్ని అది గౌరవిస్తున్నదనే కాదా?

ఈ సందేహం శ్రీ జయప్రకాశ్‌కు తోచకపోలేదు. అందువల్లనే ఆయన మనం అమెరికా ఆయుధ సహాయంపై అధికంగా ఆధారపడాలని, ఏవో కొన్ని షరతులను పెట్టకుండా అది పెద్ద యెత్తున సహాయం చేయబోదని అంటున్నారు. అమెరికా షరతులను పెట్టడం, పెట్టకపోవడం అనేది ముఖ్యం కాదు. అది షరతులను పెడితే, వాటిని మనం అంగీకరిస్తామా, లేదా అనేది ముఖ్యం. మన ఆలీన విధానానికి భంగం కలిగించే షరతులను మనం అమోదించబోవడంలేదు. పోతే, ఇతర షరతులు వేటికైనా సమ్మతించినా, దానివల్ల మన ఆలీన విధానానికి వచ్చే ప్రమాదం లేదు.

కాగా, మన ఆలీన విధానాన్ని కాపాడుకొనడానికి వీలుగా అహింసాయుత పద్ధతుల ద్వారా చైనాను ప్రతిఘటించడం మిగిలింది. అహింసాయుత ప్రతిఘటన ప్రధానోద్దేశం ప్రతికర్తులైన వారిలో హృదయ పరివర్తనను సాధించడం కాదా? వారు హృదయమే లేని వారైతే, వారిలో హృదయ పరివర్తనను ఎలా సాధించడం?

ఇది కేవలం వాదంకోసం అంటున్న మాట కాదు. మానవత్వపు విలువలను కొంతవరకైనా పరిగణించినప్పుడే అహింసా పద్ధతులు ఫలించగలవు. ఈ నాడు మావో చైనాలో మానవునికి, మానవునికి మధ్య — చివరికి భార్యకు భర్తకుమధ్య, తల్లికి బిడ్డకు మధ్య, అన్నకు తమ్మునికి మధ్య — ఆత్మీయతను నయితం "వార్మ్‌ఫీలింగిజం" అనే పేరుతో నిరసిస్తున్నారు. బహిరంగ ప్రదేశాలలో ఉరితీతలను తరచు చూస్తూవచ్చిన కారణంగా తమప్రజలు "వార్మ్‌ఫీలింగిజం" దౌర్బల్యంనుంచి బయట పడగలుగుతున్నారని ఒక చైనీస్ మంత్రి ప్రగల్భంగా చెప్పుకొన్నాడు. ఇట్టి పరిస్థితిలో అహింసాయుత ప్రతిఘటన ద్వారా చైనా దురాక్రమణ యత్నాలను మనం నిరోధించగలమా?

"మౌలికంగా" ఆలోచించే శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు ఈ విధమైన సందేహాలు తోచవు. అందువల్లనే మనందు ఏదో సాధించగలరనే ఆశలను కలిగించడం తప్ప, ఆయన సాధిస్తున్నది ఏమీ కానరావడం లేదు.

పశ్చిమ గోదావరిలో మంత్రి శ్రీ సుబ్బారెడ్డి కార్యక్రమం రద్దు

హైదరాబాద్, జులై 18— ప్రధాన మంత్రి హైదరాబాద్ పర్యటన దృష్ట్యా వీటి పాడువల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన రద్దు చేసుకొన్నారు.

మహాత్మా గాంధి, శివాజీల విలువెత్తు కాంస్య విగ్రహాలను, ఒక లక్ష యిరవై వేల రూపాయల ఖర్చుతో గోవాలో ప్రతిష్ఠించడానికి ఛత్రపతి శివాజీ మహారాజ్, దాదర్‌ఫిలిక్ మహాత్మాగాంధీ స్మారక సమితి నిర్ణయించినట్లు సమితి కార్యదర్శి శ్రీ బి. కె. పకోస్కార్ తెలిపారు

పాకిస్తాన్‌పై ఇండియా దాడి జరిపితే...

ఆసియాలోని ఒక పెద్ద దేశం సహాయం తమకు లభిస్తుందని శ్రీ భుట్టో ప్రకటన

రావల్పిండి, జులై 18—

పాకిస్తాన్‌పై ఇండియా దాడి చేసిన పక్షంలో ఆసియాలో పెద్దదైన ఒక దేశం తమను ఆదుకొనగలదని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ జుల్ఫీ ఏ భుట్టో నిన్న జాతీయ అసెంబ్లీలో ప్రకటించారు.

పాకిస్తాన్ చైనాతో రహస్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నదా అని అడుగగా సమాధాన మీయడానికి ఆయన నిరాకరించారు. ఇండియా శత్రువులు పాకిస్తాన్ వైపుకు తిరిగిన పక్షంలో మరొకదేశం శత్రువులు భారతదేశంవైపుకు తిరగలి రాగలవని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ప్రాదేశిక సమగ్రత పై ఎవరైనా దాడి జరిపితే ఆసియాలోని పెద్ద దేశం ప్రాదేశిక సమగ్రత కూడా ఆ సమాదంలో చిక్కు పడుతుందని అందువల్ల పాకిస్తాన్‌పై దాడి జరిగితే ఆ దేశం సహాయానికి వస్తుందని ఆయన వివరించారు.

ఇండియా రక్షణ పాటవం హెచ్చుగా అభివృద్ధి చెందుతున్నందువల్ల విదేశాలతో తనకున్న సంబంధాల విషయంలో పాకిస్తాన్ సంక్లిష్ట పరిస్థితిలో వున్నదని ఆయన చెప్పారు.

దానివల్ల తాము విదేశాంగ విధానాన్ని మార్చుకొనవలసి వచ్చినదని ఆయన అన్నారు.

ఇండియాకు ఆయుధ సహాయం చేయడం వల్ల అమెరికా, బ్రిటన్‌లకు పలుమార్లు పాకిస్తాన్ విరసనను తెలియజేసినదని ఆయన అన్నారు.

పాశ్చాత్యదేశాల ఆయుధ సహాయం వల్ల ఇండియాకు పాకిస్తాన్‌ను ఎదుర్కొనగల శక్తి వచ్చినదని ఆయన చెప్పారు.

పాశ్చాత్య దేశాలనుంచి తనకు అందిన సహాయాన్ని పురస్కరించుకొని ఢిల్లీ కరాచి నట్లు మరింత విద్రోహ చైతన్యానికి అవలంబిస్తున్నదని ఆయన ఆరోపించారు.

చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి మాత్రమే తాము ఇండియాకు ఆయుధ సహాయం చేస్తున్నామని పాశ్చాత్య రాజ్యాలు అంటున్నాయని. పాకిస్తాన్ పై ఈ ఆయుధాలను వినియోగించబోమని ఇండియా హామీ యిచ్చినదని ఆయన అన్నారు.

అయితే దురాక్రమణ అన్న పదాన్ని ఐక్యరాజ్యసమితి కూడా నిర్వచించలేక పోతున్నదని. అదునిక యుద్ధంలో ఎవరు దురాక్రమణదారులు ఎవరు మొదట కాల్పులు జరిపారు? అన్న విషయాలను తనకొనడం కష్టమని పాకిస్తాన్ సమాధానమిచ్చినట్లు ఆయన వివరించారు.

నౌకల నిర్మాణానికి జయంతి కంపెనీ ఒప్పందం

త్వరలోనే జపాన్ కంపెనీతో సంతకాలు

టోక్యో, జులై 18 — ఇండియాకు చెందిన జయంతి షిప్పింగ్ కంపెనీ వారికి అర్థనత భావిలో మూడు నౌకలు నిర్మించడానికి స్థానిక మిట్సుబిషిషిప్ బిల్డింగ్, ఇంజనీరింగ్ కంపెనీ లాభరహితంగా ఒక కంట్రాక్టుపై సంతకాలు చేస్తుందని భావించబడుతున్నది. ఈ కంట్రాక్టు కింద 20,600 టన్నులు పైబోలు, ముడి ఇనుము తీసుకు వెళ్లే మూడు నౌకలు నిర్మించబడతాయని జపాన్ వార్తా సంస్థ అయిన జీజీ ప్రెస్ విన్న తెలియజేసింది.

మిట్సుబిషి, జయంతి కంపెనీలు కంట్రాక్టులపై అయిదు నెలలు క్రితమే సంతకాలు చేసుకున్నాయి చెల్లింపు షరతులకు జపాన్ ప్రభుత్వం అమోదించనందున లాంఛనంగా సంతకాలు జరగడంలో జాప్యం జరిగింది. అదిలో 10 శాతం మొత్తం చెల్లించి మిగిలిన దానిని ఏడేండ్లలో తీర్చడానికి జయంతి కంపెనీ మొదటిలో ఒప్పుకొన్నది. వాటి నిర్మాణానికి 36 75,000 డాలర్లు వ్యయమవుతుంది.

పెక్కుతర్పల అనంతరం ఆర్థిక మంత్రిత్వశాఖ అంతర్జాతీయ వ్యాపారం, పరిశ్రమల మంత్రిత్వశాఖలు ఒక అంగీకారానికి వచ్చినట్లు నౌకా నిర్మాణ సంస్థలకు చెందిన వర్గాలద్వారా తెలిసింది.

ఇండియా, జపాన్‌ల వాణిజ్యంలోగల విస్తృత తేడాలదృష్ట్యాను, ఇండియా, జపాన్‌కు పశ్చిమ యూరప్ రాజ్యాలకు చెల్లించవలసిన బుకాల దృష్ట్యాను, టోక్యో ప్రభుత్వం ఈ సమస్య ఎడల జాగ్రత్తగా వ్యవహరించిందని ఆవర్గాలవారు చెప్పారు

లిస్బన్, జులై 18—పోర్చుగీసు గినీలోని దక్షిణప్రాంతంలోనికి సాయుధదళాలు చొచ్చుకొనివచ్చినవని పోర్చుగీసు రక్షణ మంత్రి జనరల్ మాత్యుయెల్‌గోమ్స్-తిరేలో నిన్న రాత్రి ఇక్కడ వెల్లడించారు.

దురాక్రమణదారులు గినీ రిపబ్లిక్‌లోని తమ స్థావరం నుంచి వచ్చారని, వారు తమయోత్సాహం కలిగించే హింసా కార్యలకు పూనుకొన్నారని ఆయన చెప్పారు.

పోర్చుగీస్ గినీ అధికారులు వాయువ్య మూలగావుంది. దానికి ఉత్తరాన సెనెగల్, దక్షిణాన గినీ రిపబ్లిక్‌లు వున్నాయి.

పశ్చిమ బెంగాల్‌లో ఆహార సమస్య

ప్రభుత్వ విధానానికి నిరసనగా 27 మంది శాసన సభ్యుల నిరశన వ్రతం

కలకత్తా, జులై 17—పశ్చిమ బెంగాల్‌లో ఇటీవ పరిస్థితి మేర్పడినదృష్ట్యా ప్రభుత్వము కొత్తగా ఆహార విధానాన్ని ప్రకటించనందుకు నిరసనగా 27 మంది ప్రతిపక్ష సభ్యులు రాష్ట్ర శాసనసభ ముందు నిన్నటి నుంచి నిరాహార దీక్ష ప్రారంభించారు.

వీరు మూడు రోజులు నిరశన వ్రతం పూనగలరని ప్రకటించారు.

వీరిలో కమ్యూనిస్టు సభ్యులు లేరు.

ప్రభుత్వం ఆహార విధానంపై నిన్న రాష్ట్ర శాసన సభలో గందరగోళం ఏర్పాడిన పలితంగా సభా నిర్వాహకులైన డిప్యూటీ స్పీకర్ శ్రీ అనుతోక్ మల్లిక సభను అరగంట సేపు వాయిదా వేశారు. అప్పుడే 27 మంది సభ్యుల నిరాహార దీక్ష ప్రారంభమైంది.

కమ్యూనిస్టు సభ్యులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు

నిరాహార దీక్షను ప్రారంభించినవారిలో పార్శ్వర్తు బ్లాకు సభ్యులు పదకొండు మంది రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ సభ్యులు ఆయిదుగురు, పి ఎస్ పి సభ్యులు ఆయిదుగురు లోకసేవక్ సంఘం సభ్యులు నలుగురు రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు ఒకరు ఇండిపెండెంట్ సభ్యుడు మరొకరు వున్నారు.

నిరాహారదీక్ష ద్వారా హృదయ పరివర్తనం కలిగించాలన్న గాంధేయ విధానంలో తమకు నమ్మకం లేకపోయినప్పటికీ తమ కోర్కెలను ఇలవరచుకొనే నిమిత్తం ఒక రోజు నిరాహారదీక్ష చేయడానికి నిర్ణయించామని పి ఎస్ పి. నాయకుడు శ్రీ శైలేన్ అధికారి తెలియ జేశారు.

నిరాహారదీక్ష పూనిన వారిలో పార్శ్వర్తు బ్లాకు నాయకుడు శ్రీ హేమంతకుమార్ బోస్ పి ఎస్. పి నాయకుడు శ్రీ నాని భట్టాచార్యజీ లోకసేవక సంఘం నాయకుడు శ్రీ గిరీష్‌మహతో ప్రభృతులు వున్నారు.

శ్రీ పి. సి. సేన్ ప్రకటన

ముఖ్యమంత్రి శ్రీ పి. సి సేన్ నిన్న శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ ఆహారధాన్యాల ధరలను అదుపు చేసే విధానాన్ని ప్రవేశ పెట్టబోవడం లేదని ప్రకటించారు.

ఆహార సమస్యలో కేంద్ర ప్రభుత్వ విధానం మారి నప్పుడే రాష్ట్ర ప్రభుత్వం కూడా తన విధానాలను మార్చుకొనడం జరుగుతుందని ఆయన వివరించారు.

మలుగు బియ్యం ధర 30 రూపాయలకు మించి నప్పటినుంచి తమకు అవసరమైన రేషన్‌లను వివిధ ప్రాంతాలలోగల 11900 చౌకడిపోల్లోద్వారా పొందగలుగుతున్నారని చెప్పారు.

గతవారంలో రాష్ట్రంలోని 55 లక్షల మంది చౌకడిపోల్లోద్వారా బియ్యం కొనుగోలుచేశారని ముఖ్యమంత్రి తెలియజేశారు

బియ్యం వ్యాపారులు నిల్వచేస్తున్నట్టు వచ్చిన వార్తలు నిరాధారమైనవని ఆయన త్రోసిపుచ్చారు

ధాన్యం ధరను ఎక్కువ చేయాలని ఉత్పత్తి దారులే కోరుతున్నారని ఉత్పత్తి దారులనుంచి ధాన్యం సేకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టనని శ్రీ సేన్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, మైసూరుల మధ్య బస్సు సర్వీసు

మైసూరు, జులై 18 — ఆంధ్రప్రదేశ్ మైసూరు ప్రభుత్వాల మధ్య బస్సు సర్వీసుల విషయంలో ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది.

ఈ ఒప్పందం ప్రకారం గుల్బర్గా-హైదరాబాద్, కర్నూలు - బెంగుళూరుల మధ్య ఉభయ ప్రభుత్వాలు ఎక్స్‌ప్రెస్ బస్సులను త్వరలో నడపడానికి ఏర్పాట్లు చేస్తున్నాయి.

హైదరాబాద్ నుంచి బీదర్ మధ్య బస్సులు నడుస్తాయట.

గుర్తించబడిన విద్యా సంస్థలలో చదివే విద్యార్థులకు పాత బస్సు రేట్లలో నూటికి యాభై వంతులు తగ్గింపు సౌకర్యం కలిగించడానికి తిరుచూర్ జిల్లాలోని ప్రయివేటు బస్సుల యజమానులు అంగీకరించారు.

అనుబంధ కళాశాలల సిబ్బంది సర్వీస్ నిబంధనలు

రూపొందించడానికి సంఘాన్ని నియమించాలని హైదరాబాద్ సభ అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 18 — ఉస్మానియా యూనివర్శిటీ అనుబంధ కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సర్వీస్‌కు సంబంధించిన నిబంధనలు రూపొందించి, వాటిని అమలుజరిపే విషయం పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించాలని గతవారంలో ఇక్కడ జరిగిన అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల మహాసభ వారు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఆ సంఘంలో ఉపాధ్యాయులకు కూడా ప్రాతినిధ్యం యివ్వాలని వారు కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటుల నిబంధనలు కూడా పునర్వ్యవస్థీకరించాలని మహాసభ వారు అర్థించారు

ప్రస్తుతం యూనివర్శిటీ కళాశాలలలో అమలులోవున్న సెలవు నిబంధనలు అనుబంధ కళాశాలలకు కూడా వర్తింప చేయాలని మహాసభలో తీర్మానించారు. శాశ్వత ఉపాధ్యాయులకు తదుపరోడానికి మూడేండ్లు సెలవు మంజూరు చేయాలని, ఒక ఏడాది పూర్తిజీతం, రెండేండ్లు సగం జీతంతోను సెలవు మంజూరు చేయాలని కోరారు. తగిన వ్యవధి యివ్వకుండా ఏ ఉపాధ్యాయుని సర్వీస్ నుంచి తొలగించరాదని, వారికి వాదించుకొనే సావకాశం యివ్వాలని పేర్కొన్నారు

1963-64 సంవత్సరానికి ఈ కింది వారితో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

శ్రీ వయ్యిద్ అలీఖాన్ (అధ్యక్షుడు) శ్రీ వి నరసింగరావు, కుమారి కె రాధామణి (ఉపాధ్యక్షులు) శ్రీ కె. దత్తాత్రేయులు (కార్యదర్శి) కుమారి లీలా నారాయణరావు (సంయుక్త కార్యదర్శి).

ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయాలు

మిశ్రా ప్రభృతుల ఇష్టాగోష్ఠి చర్చలు

న్యూఢిల్లీ, జులై 18—ఇటీవల ఉప ఎన్నికలలో పరాజయాలను గురించి చర్చించడానికై ఎ ఐ సి సి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆగస్టు 7, 8 తేదీలలో ఇష్టాగోష్ఠిగా సమావేశ మౌతారు

ఎ. ఐ సి సి. ప్రత్యేక సమావేశం ఆగస్టు 9, 10 తేదీలలో ఏర్పాటయింది.

ఈ ఇష్టాగోష్ఠి సమావేశంలో సభ్యుల సంస్థ బాహీనతను గురించి, సంఘటితం చేయడానికి మార్గాలను గురించి చర్చిస్తారు.

ఎ. ఐ సి సి. ప్రత్యేక సమావేశం ఏర్పాటు కావాలని ప్రతిపాదించిన శ్రీ ఎస్. ఎన్. మిశ్రా (ఎం పి) ఈ ఇష్టాగోష్ఠి సమావేశానికి తేదీని నిర్ణయిస్తూ, ఈ సమావేశంలో కర్తవ్యాలపై ఒక పత్రం తయారు చేయబడుతున్నదని చెప్పారు.

ఇటీవల ఉపఎన్నికలలో పరాజయాలతో పాటు, వివిధ రాష్ట్రాలలో వర్గ విభేదాలు, ప్రతివక్షం వ్యతిరేక ప్రచారం విస్తృతరూపం దాల్చినవని ఆయన ఒక పత్రికా విలేకరులతో వివరించారు

ఈ సమావేశానికి 160 మంది కాంగ్రెస్ కార్యకర్తలు హాజరు కాగలరని శ్రీ మిశ్రా తెలిపారు.

ఇండియాలో సంయుక్త వైమానిక విన్యాసాలు

అమెరికా, బ్రిటన్‌ల ప్రతిపాదనను భారత ప్రభుత్వం అంగీకరించగల సూచన

న్యూఢిల్లీ జులై 18—

చైనా విమానదాడిని జరిపితే దానిని ప్రతిఘటించగల శక్తి సామర్థ్యాలు భారత విమాన దళానికి ఎంతవరకు వున్నవో పరీక్షించే నిమిత్తం తమతోపాటు సంయుక్త విన్యాసాలు జరపాలన్న అమెరికా, బ్రిటన్‌ల ప్రతిపాదనను అంగీకరించడానికి ఇండియా నిశ్చయించినట్టు తెలియవచ్చింది,

ఈ విషయమై ఇండియా కొద్ది రోజులలో అధికార ప్రకటన చేయగలదని భావిస్తున్నారు

ఇండియా విమానదళంలో ఏర్పాటు చేస్తున్న రాడార్ తదితర యంత్రాలను నిపుణతతో వినియోగించగలిగే నిమిత్తం ఈ సంయుక్త విన్యాసాలు ఏర్పాటు చేస్తున్నారు.

ఈ సంయుక్త విన్యాసాలు భారతీయ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించాలన్న హామీ మీదనే అమెరికా బ్రిటన్‌ల ప్రతిపాదనను ఇండియా అంగీకరించడానికి నిశ్చయించినట్టు తెలుస్తున్నది.

ఈ విన్యాసాల కార్యక్రమం అమెరికా బ్రిటన్‌ల సైనిక జోక్యంలో భాగం కాదని ఇక్కడి సమాచార వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఈ సంయుక్త విన్యాసాలను వచ్చే వసంతకాలంలో నిర్వహించగలరని భావిస్తున్నారు.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సమస్య

సీనియర్ మంత్రుల ఇష్టాగోష్ఠి చర్చలు

న్యూఢిల్లీ, జులై 18—బొకారో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో జరిగిన అభివృద్ధిని గురించి చర్చించే నిమిత్తం నేడిక్కడ కేంద్ర మంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ప్రధానితోపాటు ప్లానింగ్ మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం హాజరైనారు.

నేటి సమావేశంలో జరిగిన చర్చల వివరాలు గురించి వెల్లడించడానికి అధికార వర్గాలవారు నిరాకరించారు.

"అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై మాస్కో చర్చలలో ఒప్పందం కుదరవచ్చు"

వాషింగ్టన్ పత్రికా గోష్ఠిలో ప్రెసిడెంట్ కెనెడీ ఆశాభావం

ఇప్పుడప్పుడే శిఖరాగ్ర సమావేశం సూచనలు కానరావడంలేదని వివరణ

వాషింగ్టన్, జులై 18—

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై మాస్కోలో జరుగుతున్న చర్చలలో ఒక ఒప్పందం కుదరగలదని తాను ఆశిస్తున్నానని ప్రెసిడెంట్ కెనెడీ నిన్న ఇక్కడ చెప్పారు.

చైనా-సోవియెట్ సంబంధాలలో చాలా 'వొత్తిడి' ఏర్పడినట్టు సూచనలు కన్పిస్తున్నాయని కూడా ఆయన అన్నారు.

శ్రీ కెనెడీ నిన్న ఇక్కడ పత్రికాగోష్ఠిలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలు తెలియజేశారు. ఇవి పత్రికా సంప్రదాయమని ప్రవచిస్తూ, మాస్కోలో వున్న అమెరికా, బ్రిటన్‌ల ప్రతినిధులు అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందాన్ని గురించి తప్పనిసరి రెండు రాజ్యకూటాలకు సంబంధించిన ఇతర సమస్యలను గురించి సోవియెట్ యూనియన్‌తో చర్చించడం లేదని చెప్పారు.

గత సోమవారంనాడు ప్రారంభమైన ఈ సంప్రతింపులు వ్యవహార సరళిలో కొనసాగుతున్నవని ఆయన అన్నారు.

సమాజమైన భద్రతకోసం పర్యవేక్షణ అవసరం లేకుండా వాతావరణం అణ్వస్త్ర పరీక్షలు, జలాలలోను, రోదసిలోను జరిపే అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒక ఒప్పందం కుదరగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

అణ్వస్త్రపరీక్షల నిషేధంపై మాస్కోలో త్వరలో ఒప్పందం అమెరికా వెనెట్ అమోదయోగ్యంగా వుండదని ఆయన అన్నారు.

మాస్కో సంప్రతింపులు విజయవంతమైనట్లయితే ప్రపంచమంతటా అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి సమగ్రమైన ఒప్పందాన్ని కుదుర్చుకొనవలసిన అవసరం ఎంతో వున్నదని ఆయన చెప్పారు.

మాస్కో సంప్రతింపులు కొనసాగుతున్నందువల్ల వాటి ఫలితాలను గురించి ముందుగానే వూహాగానాలు చేయడం మంచిదాదని అందువల్ల ఈ విషయంపై తనను ఎక్కువగా ప్రశ్నలు అడిగవద్దని ఆయన విలేకరులతో అన్నారు.

నీగ్రోలకు కెనెడీ విజ్ఞప్తి

నీగ్రోలకు కూడా సమాన హక్కులు కావాలని ప్రదర్శనలు జరుపుతున్నవారు తమ చర్యలు కొట్లాటలకు దారితీయకుండా తగు జాగ్రత్త వహించాలని శ్రీ కెనెడీ విజ్ఞప్తి చేశారు.

కేంబ్రిడ్జి, మేరీలాండ్‌లోని పరిస్థితిపట్ల ఆయన ఆందోళనను వ్యక్తం చేశారు.

నీగ్రో హక్కులను మెరుగు పరచడానికి ప్రభుత్వం తీసికొనే చర్యలు జాతి వివక్ష వ్యతిరేక ప్రదర్శనలు అవరోధంగా వున్నవని మీరు భావిస్తున్నారా అని అడుగగా ప్రదర్శనలను జరపడంవల్ల సమాజశాంతి హక్కులు పరిరక్షణను కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన చెప్పారు.

సంక్షోభాలకు దారి తీసిన ప్రదర్శనను గురించి, ఆగస్టు 28 వ తేదీన వాషింగ్టన్ వస్తున్న నీగ్రో ప్రతినిధివర్గం నిర్ణయాన్ని గురించి ఆయన మాట్లాడుతూ, నీగ్రో ప్రతినిధివర్గం తమ పాలక నాయకులను ప్రభుత్వానికి తెలియజేయడానికి వాషింగ్టన్ మధ్య జరుగుతున్న సిద్ధాంత చర్చల ఫలితాలను గురించి చెప్పడానికి ఆయన నిరాకరించారు.

చైనా, రష్యాల మధ్య ఏర్పడిన విభేదాలు సమసిపోతాయని బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోం చేసిన ప్రకటనపై మీ అభిప్రాయం ఏమిటని అడుగగా ఆయన ఈ సమాధానాన్ని యిచ్చారు. చైనా వైఖరి యుద్ధానికి దారితీసేదిగా వుందని ఒక విలేకరి అనగా ఆయన అంటున్నారు.

చైనా సిద్ధాంత సమ్మతాలను ఇలవరచి నిమిత్తం అణ్వస్త్ర పరీక్షలపై ఒప్పందం కుదుర్చుకొనాలని రష్యా అభిలషించడం లేదని ఆయన చెప్పారు.

సోవియెట్ అణ్వస్త్రాలతో పోటీ చేయాలని చైనా వాంఛిస్తున్నదని ఆయన అన్నారు

తండ్రిమండలానికి మానవుని పంపించే ఉద్దేశాన్ని సోవియెట్ యూనియన్ విరమించుకొనవచ్చునని వార్తలు వస్తున్నప్పటికీ అమెరికా మాత్రం ఇంకా ఆ సంకల్పంతోనే వున్నదని ఆయన తెలియజేశారు.

తండ్రిమండలానికి మానవుని పంపించే ఉద్దేశాన్ని సోవియెట్ యూనియన్ విరమించుకొనవచ్చునని వార్తలు వస్తున్నప్పటికీ అమెరికా మాత్రం ఇంకా ఆ సంకల్పంతోనే వున్నదని ఆయన తెలియజేశారు.

నవచైనా వార్తా సంస్థ వ్యాఖ్య

హాంగ్‌కాంగ్, జులై 17—మాస్కోలో సోమవారం నాడు ప్రారంభమైన అణ్వస్త్ర పరీక్షల నిషేధం చర్చలను గురించి నవచైనా వార్తా సంస్థ మొదటిసారిగా నిన్న ప్రకటన చేసింది.

ఈ చర్చల ప్రారంభ సమావేశానికి రష్యా ప్రధాని క్రుశ్చెవ్ అధ్యక్షత వహించినట్టు అది తెలిపింది.

ఈ చర్చలపై నవచైనా వార్తా సంస్థ ఒక వ్యాఖ్యానం చేస్తూ అమెరికన్ అధికారులు, నిపుణులు చేస్తున్న వ్యాఖ్యలను బట్టి ఈ అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని కోరడంలో అమెరికా ప్రభుత్వం అభిప్రాయాలు స్పష్టమవుతున్నవని పేర్కొన్నది.

జూన్ నెలవ తేదీన ప్రెసిడెంట్ కెనెడీ చేసిన ప్రకటనలో అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందానికి, అమెరికా చేస్తున్న కృషి విరామదీకరణకు శాంతి పరిరక్షణకు తీసుకునే చర్యలలో ఒకటిగా ప్రజలను విశ్వసింపచేయడానికి యత్నం జరిగినదని, అయితే స్టాన్ అమెరికా అధికారులు చేసిన పెక్కు ప్రకటనలు కెనెడీ ప్రకటనను నమ్మ చేస్తున్నదని ఇది సమర్థించింది.

కేరళ ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

తిరువనంతపురం, జులై 18—కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్ శంకర్ నేటి పుదుచేరి ఐయలుదేరి విమానంలో ఢిల్లీ వెళ్ళారు

"మీపైన, రాష్ట్ర పరిశ్రమల మంత్రిపైన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన అవినీతి ఆరోపణల సందర్భంలో మీరు ప్రధాన మంత్రిని కలుసుకుంటారా?" అని విమానాశ్రయంలో విలేకరులు ప్రశ్నించగా, ఈ విషయంలో తాను చెప్పగలిగినది లేదన్నారు.

బంగాళఖాతంలో భారత యుద్ధ నౌకల విన్యాసాలు

భారీ ఫిరంగుల కాల్పులలో శిక్షణ

ఐ. ఎన్. ఎస్. మైసూరు, జులై 18—భారతీయ నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకలు విక్రాంత్ దీవులకు 70 మైళ్ళ దూరంలో విన్యాసాల కార్యక్రమంలోనున్న గంటసేపు భారీ ఫిరంగుల కాల్పులు జరిపినవని. 'ఐ. ఎన్ ఎస్. మైసూరు' నౌకనుంచి సమాచారం చేరింది.

రాజపుట్, రాజా, త్రిశూల్, తల్వార్, బియార్ బెట్వా-అనే నౌకలు ఏడు మైళ్ళ ఎడంగా వుండి కాల్పులు జరిపినవి. లక్ష్యం ప్రకారం ఈ నౌకలు కాల్పిన గుళ్ళు ఐ. ఎన్. ఎస్. మైసూరు నౌకకు కొద్ది గజాల దూరంలోనే పడినవి.

ఐ ఎన్. ఎస్. మైసూరు నౌకకూడా తిరిగి కాల్పులు జరపగా చట్టు ఏడుమైళ్ళ దూరంలోవున్న నౌకలకు కొద్ది గజాల దూరంలోనే గుళ్ళు అమర్చిన ప్రకారం పడినవి.

యువజనకాంగ్రెస్‌ను పటిష్ఠం చేయడానికి మార్గాల అన్వేషణ

శ్రీ పద్మాలయావారి 'మూగనమ్మకాలు" చిత్రంలో సరోజాదేవి

భారత దేశంలో

అంతర్జాతీయ స్థాయికి రాగల చిత్రాల కొరత

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో ప్రదర్శింపదగు ఉత్తమ భారతీయ చిత్రాలను ఎన్నిక చేయడానికి ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన భారత ప్రభుత్వం పరిశీలనలో వున్నదని కేంద్ర సమాచార శాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఇటీవల వెల్లడించారు.

ఈ సందర్భంలోనే ఆయన నిర్మాతలకు ఒక చిన్న మాటకూడా చేశారు అంతర్జాతీయ ఖ్యాతిని పొందగల చిత్రాలను కనీసం మూడింటినయినా నిర్మించాలని కళాత్మకమైన చిత్రాలు తీయడానికి కొంతమంది నిర్మాతలయినా ధైర్యం చేసి ముందుకు రావాలని ఆయన చెప్పారు. కళాత్మకంగా తీసిన చిత్రం స్వదేశంలో మొదటిసారి హిట్ కాకపోయిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో ప్రశంసలను అందుకున్నట్లయితే రెండవసారి ఆ నిర్మాత, ఆ దర్శకుడు తీసిన చిత్రాలకు ప్రజల మంచి ఆపూర్వాదరణ లభిస్తుందని కూడా ఆయన అన్నారు.

బయటే ఇదే సమయంలో ఆయన భారతీయ చలన చిత్ర నిర్మాతలకు ఒక హెచ్చరిక వంటి దాన్ని చేశారు.

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో పాల్గొన్నవారు భారతీయ చిత్రాలను కూడా ప్రదర్శించాలని కోరుతున్నారని, ఇలా ప్రదర్శించే చిత్రాలలో భారతీయ ప్రజాజీవనాన్ని, సమాజాన్ని చూడాలని వారు ఆశిస్తున్నారని, అంతే కాని పాశ్చాత్య జీవనానికి అనుకరణను ఈ చిత్రాలలో చూడాలని వారు కోరడం లేదని ఆయన అన్నారు.

హాలీవుడ్ చిత్రాల ప్రభావం కిలోనయిన నేటి నిర్మాతలకు ఇదొక హెచ్చరికలాంటిదే. నేడు వస్తున్న చిత్రాలలో వాస్తవికతకు బదులు అవాస్తవికత, భారతీయ జీవనానికి బదులు, పాశ్చాత్య జీవన రీతి అనుకరణ హెచ్చుగా వుంటోంది. ఈ విషయాన్ని ఎవరూ కాదనలేరు.

హాలీవుడ్ చిత్రాలను హిందీ చిత్ర నిర్మాతలు చిత్రాలను తీయడం, వాటి నకలు మరొకరు మరొక భాషలో చిత్రాన్ని నిర్మించడం నేడు పరిపాటయిపోయింది (ఈ సూత్రం నిర్మాతలందరికీ వర్తిస్తుందనుకోడం.) పెక్కుమంది భారతీయ జీవన విధానాన్ని ప్రతిబింబించే చిత్రాలను తీస్తున్నమాట వాస్తవమే. అయితే కొంతమంది పాశ్చాత్య చిత్రాలను గుడ్డిగా అనుకరిస్తున్నారు. వారి చిత్రాలలోని సంగీతంకూడా పాశ్చాత్య పద్ధతిలోనే వుంటున్నది.

ఆంగ్ల చిత్రాల జాబితాలో, యితివృత్తాలు కనీసం కనీస జ్ఞానంలేకుండా తెలుపకుండానే బాహుళ్యంగా జరుగుతున్నది. రెండు, మూడు సంవత్సరాల క్రితం విడుదలయిన ఒక హిందీ చిత్రంలో హాలీవుడ్ ట్యూన్‌ను పూర్తిగా వినియోగించుకొన్నారు.

అలాగే అల్ ఫ్రెడ్ హిచ్‌కాక్ తీసిన "ది మాన్ హూ న్యూ టూమచ్" అన్న చిత్రం యితివృత్తం ఆధారంగా తెలుగులో ఒక చిత్రం వచ్చింది. అది ఇర్వింగ్ పిల్ తాదన్న, ప్రజల మెప్పారు కదా అన్న అభిప్రాయంతో దాపని ఏఆంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకో పంపారనుకోండి. ఎంత అవహేళనకు గురికావలసి వస్తుంది!

అలాగే లాక్‌హార్ట్ నటించిన "కమ్ సెప్టెంబర్"లో ట్యూనును కూడా మరొక చిత్రంలో వాడడం జరిగింది.

కమ్ సెప్టెంబర్ ట్యూను వున్న రికార్డు నేడు ప్రపంచంలో విపరీతంగా ఎగిసిపడుతోంది. అలాంటిదానిని ఎగిసి సంగీతాలు ఎందుకు వాడారో అర్థం కావడం లేదు. ఈ చిత్రం అన్ని విధాలా బాగుంది. అందువల్ల దానిని అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకి పంపించారనుకోండి. హాలీవుడ్ వారికి చిరపరిచితమైన ఆ బాణీని మన న్యాయనిర్వేతలకు భారతీయ చిత్రాలంటే ఎంతటి అభిప్రాయం కలుగుతుంది?

ఈ ఒక్క చిత్రాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పడం లేదు ఒక తమిళ జానపద చిత్రంలో కూడా స్పానిష్ నృత్యాన్ని ప్రదర్శించారు బొంబాయిలో దిగుమతి అవుతున్న హిందీ చిత్రాలలో నూటికి కోటికి ఏ ఒక్కటో తప్ప మిగిలినవన్నీ పాశ్చాత్య జీవనాన్ని ప్రతిబింబిస్తూనే వున్నాయి

జాజ్ సంగీతం రాక్ ఎన్ రోల్ నృత్యం లేని చిత్రాలు చాలా కొద్ది,

దక్షిణాది చిత్రాలలోని పాటలు చాలవరకు హిందీ బాణీలను పోలి వుంటున్నాయి. ఈ విషయం అందరికీ తెలిసినదే. పౌరాణికం, జానపదం, సాంఘికం అనే వివక్ష లేకుండా అన్నింటిలోను హిందీ బాణీలను అనుసరిస్తున్నారు. అందువల్లనే మన దక్షిణాది చిత్రాలకు జాతీయ అవార్డులు అంతగా రావడం లేదేమో!

ఏది ఎలావున్నప్పటికి డాక్టర్ గోపాలరెడ్డి గారు అన్నట్టు భారతీయజీవనాన్ని, భారతీయ సమాజాన్ని ప్రతిబింబించే చిత్రాలను తీసి మన చలన చిత్రరంగానికి అంతర్జాతీయ రంగంలో గౌరవ స్థానాన్ని కల్పించే బాధ్యత నిర్మాతలపై వున్నది.

—వి.

రాణీ సంయుక్త

సరస్వతీ పిక్చర్స్‌వారి "రాణీసంయుక్త" చిత్రం ఆంధ్రదేశమంతటా త్వరలో విడుదల కాబోతున్నది. యోగానంద్ దర్శకత్వం వహించిన యీ చిత్రంలో పద్మిని, రాగిణి, యం. యన్. రాజు, యం. జి రామచంద్రన్ ముఖ్యగువారు నటించారు. శ్రీ పిలిమ్స్ ద్వారా ఈ చిత్రాన్ని విడుదల చేస్తారు.

చిత్ర జ్యోతి

చలనచిత్ర నిర్మాణంలో ఎదురౌతున్న చిక్కులు

సినిమా ప్రపంచంలో నానాటికి క్లిష్ట పరిస్థితులు ఏర్పడుతున్నాయే తప్ప - సాధ్యసాధ్యాలు కనిపించడంలేదు ఒక సంవత్సరానికీ మరో సంవత్సరానికీ చిత్ర నిర్మాణం సంఖ్యలో అభివృద్ధి కనిపిస్తున్నది కాని— సాంకేతికంగా గాని, మరో రూపేణా గాని అభివృద్ధి కనిపించడమే లేదు. సగటు సినెలకు వస్తున్న నాలుగు చిత్రాలలోనూ కనీసం ఒక్కటయినా విజయవంతం కావడం కష్టతరమై పోతున్నది. దీనికి కారణం— కథలో గాని, ఇతరత్రా గాని — నవ్యత, రమ్యతలు చూపలేక పోవడమే! నానాటికీ, సినిమా పరిశ్రమ వ్యాపార దృష్టితోనే చూడబడుతున్నది గాని - కళాత్మకంగా చూడబడడమే లేదు.

కథకు శాస్త్రయినా ప్రాముఖ్యం ఇస్తేనే గాని చిత్రనిర్మాణ లక్ష్యం సిద్ధించదు, వ్యాపారం ప్రధానం కాబట్టి కావలసినా అవసరం లేక పోయినా చిత్రాల్లో "వినోదం" పేరుతో కావలసినంత "అవసరం" ప్రవేశపెట్టబడుతున్నది. దీనా, విజయసిద్ధి కలగడం లేదు. దీనికి కారణం బోధపడడం లేదని, మనం అనుకుంటాం గాని నిజానికి చిత్ర పరిశ్రమలో వున్న వారందరికీ నిజం తెలుసు! అన్నారొక ప్రసిద్ధ చలన చిత్ర నిర్మాత ఇటీవల "ఆంధ్రజ్యోతి" విలేకరితో మాట్లాడుతూ.

సినిమా పరిశ్రమలో వున్న లోటుపాట్లూ, ఇబ్బందులూ, బాధలూ, బాగోగులూ ఆయన మాటాడుతూ "ఐతే కళాత్మకంగా చిత్రాన్ని నిర్మించడం అన్నది నేటి పరిస్థితులలో ఇబ్బందితో కూడుకున్నది. ఎందుచేతంటే మేం అనుకొన్నట్టుగా - మా 'ప్లాను' ప్రకారమూ ఏదీ సాగడం లేదు. సాగదు. అనుకున్న దొకటి - తీరా షూటింగుకు పోతే జరిగేది ఒకటి. చిత్రంలో వున్న కొన్ని దృశ్యాలయినా చక్కగా, నిండుగా చిత్రించాలని అనుకొంటాము. పథకం వేసుకుంటాము ఐతే, ఆ దృశ్యానికి కావలసిన తారలు, ఒకటి రెండు కాల్‌షీట్లు మాత్రమే ఇస్తారు ఆ రెండు రోజుల్లోనూ పని పూర్తిచేసుకో వచ్చునని మనం అనుకుంటాము కాని పూర్తికాదు పూర్తికాకపోతే, ఈ తారలు మళ్ళీ ఎప్పటికోగాని దొరకరు. వాళ్ళు దొరికేవరకూ స్టూడియోలో సెట్టును అట్టే పెట్టుకొందామంటే సాగదు.

"మేము సెట్టు వేసుకున్న 'ఫ్లోరు' ఇంకెవరికో ఆ మర్నాటినుంచి "బుక్" అయిపోయి వుంటుంది. కాబట్టి సెట్టు తీసివేయవలసి వస్తుంది మళ్ళీ తారలు దొరికినాడు మళ్ళీ ఈ సెట్టును వేసుకుందామంటే, అది మరీ ఇబ్బందితో కూడుకున్న పని,దానివల్ల వ్యయ ప్రయాసలు రెండూ వున్నాయి. అందువల్ల వున్న కాలంలోనే అనుకున్న దృశ్యాన్ని ఏదో విధంగా షూట్ చేసితీరాలి. దృశ్యంలోని సంభాషణలు తగ్గించుకోవలసి వస్తుంది షాట్స్ తగ్గించుకోవలసి వస్తుంది ఇంతచేసినా - హడావిడిగా తియ్యడంలో "ఏరో" వస్తుందిగాని. "క్వాలిటీ" రాదు సరియైనవెలుగు ఏర్పాటు చేసుకునేందుకూ వ్యవధి లేక తుదకు చిత్రించుకోవడానికి అవకాశం లేక. ఆదొక మాదిరిగా తయారవుతుంది. "క్వాలిటీ" కావాలనుకున్న నిర్మాతలకు ఈ విధంగా అది దుర్లభమై పోతున్నది!" అన్నారు ఆయన.

"తారలూ, పెద్దముఖ్యం అని కొందరనుకుంటారు. కథే ముఖ్యం అనికొందరంటారు. "వినోదం" ముఖ్య అని ఇంకొందరి వాదం. ఏది ఏమైనా—చిత్రానికి "పరిపూర్ణత" సిద్ధించాలి. కేవలం తారలూ పెద్దవున్నంత మాత్రానచిత్రాలు విజయం పొందలేవు. అలాగే "మంచికథే" ఇనా, విజయం పొందదేమో "మంచి కథ" విజంగా వున్నప్పుడు, దానికి తగ్గ తారలూ వుండాలి! సంగీతమూ వుండాలి;

"ఆంధ్రజ్యోతి" సినిమా విలేకరి

ఇతర హంగులూ వుండాలి. "నిజంగా కథ అంత మంచిదయినప్పుడు తారలెందుకు? కొత్త వారితో తియ్యరాదా?" అని కొందరంటారుగాని నేను ఒప్పుకోను. నిజంగా అది మంచి కథ అయినప్పుడు-మంచి తారలు. పేరున్నవాడు - వున్నప్పుడే గాని సార్థకత రాదని నా నమ్మకం,

"ఈనాడు మనకు-మనకే కాదు-అందరికీ సొంతంగా ఆలోచించే ఓపిక పోయింది. తీరా ఆలోచించినా, ఆ ఆలోచనను ప్రజలు కాదనవచ్చును. అందుకనే ఒక భాషలో బాగా పోయిన చిత్రాన్ని ఇంకో భాషవాడుకొని ఆ చిత్రాన్ని నిర్మిస్తున్నారు తమిళంలో విజయవంతమయిన చిత్రాలను మనం నిర్మిస్తున్నాం మన చిత్రాన్ని చూచి హిందీవాడు నిర్మిస్తున్నారు. ఇలా వారి చిత్రాన్ని మరొకడు నిర్మిస్తున్నారు. ఇలా పరిభ్రమిస్తున్నది.

"ఇదంతా కేవలం వ్యాపారం కాదా? చిత్ర నిర్మాణ లక్ష్యం వ్యాపారమే ఐనా "కళ"ను కాస్తయినా జోడించవచ్చును గదా అని నేను అనుకుంటాను. ఐతే పైన చెప్పినట్టుగా ఈ రోజుల్లో కళాత్మక చిత్రం కావాలంటే, చాలా ఇబ్బందులు పడాలి చాలాధనం వ్యయం చెయ్యాలి. అంత ధనం వ్యయం చేసే పరిస్థితులలో మాత్రం నేటి పరిభ్రమ లేదు!"

"వన్నులు మీద వన్నులొకటి — రోజు రోజుకూ అధికమవుతూ వున్నాయి. ఫిల్మ్, స్టూడియోల అద్దె తారల రేట్లు, ఇతర ఖర్చులు అన్నీకూడా పెరుగుతూనే ఉన్నాయి పూర్వం రోజులలోని చిత్ర నిర్మాణానికీ నేటికీ ఎంత భేదం వచ్చిందో తలచుకుంటే ఆశ్చర్యం వేస్తుంది ఈనాడు ఐదు లక్షల రూపాయలు చేతబట్టుకున్నా - ఒక మాదిరి చిత్రాన్ని నిర్మించడం సాధ్యంకాదు ఎక్కువ బడ్జెట్ పెట్టితీస్తే, మన మార్కెట్ చిన్నదికావడం మూలాన, పెట్టుబడి రావడంకష్టం! ఇలాగే ఇంకా ఎన్నో ఎన్నో క్లిష్టపరిస్థితులు పరిశ్రమను ఎదుర్కొంటూనే వున్నాయి ముందు ముందు ఏమౌతుందో ఇవి ఎలా పరిణమిస్తాయో చెప్పదింకష్టం!" అన్నారా నిర్మాత.

కొత్త చిత్రం ప్రారంభం

రోహిణి పిక్చర్సువారు ఈ నెల 21 వ తేదీన "అమ్మా నాన్న" అనే చిత్రాన్ని ప్రారంభిస్తున్నారు. మెజిస్టిక్ స్టూడియోలో ఆనాడు ముహూర్తం జరిగి - మూడు రోజులపాటు షూటింగ్ జరుగుతుంది. ఈ చిత్రానికి కథ, మాటలూ వ్రాయడమేకాక, నిర్మాతగా వ్యవహరిస్తూ దర్శకత్వంకూడా వహిస్తున్నారు శ్రీ యడవల్లి లక్ష్మీనారాయణ. కొంజేటి పుహరనాథ్, నాగయ్య, రాజనాల, వడలిపాటి బాలకృష్ణ, ఛాయాదేవి రాజశ్రీ, హేమలత సురభిబాలసరస్వతి మున్నగువారు నటిస్తారు. నాయకి పాత్ర ధారిణి మాత్రం ఇంకా నిర్ణయం కాలేదు. టి. వి. రాజు సంగీత దర్శకత్వం వహిస్తున్నారు: ఛాయాగ్రహణం మళ్లీ ఇరానీ నిర్వహిస్తారు.

వచ్చేనెలలో విడుదలయ్యే చిత్రాలు

శివాజీగణేశన్ "శివాజీ ఫిల్మ్స్" పేరిట సొంతంగా ఒక తమిళ చిత్రాన్ని నిర్మిస్తున్నారు ఇది పౌరాణిక చిత్రమే ఐనా "ఈస్ట్‌మన్ కలర్"లో నిర్మించబడుతున్నది. మరీ భారత దేశంలో పౌరాణిక చిత్రాలు కూడా "కలర్"లో నిర్మించబడుతున్నాయి అన్నమాట!

(మిగతా 5 వ పేజీలో)

వాసవీవారి "అనుబంధాలు" చిత్రంలో కృష్ణకుమారి

హిందీ చిత్ర జగత్తు

సోనేకే చిడియాను నిర్మించిన ప్రముఖ రచయిత సహీద్ లతీఫ్ గురుదత్ తీస్తున్న కొత్త చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు దీనిలో మాలాసిన్హా, గురుదత్‌లు నాయిక నాయకులుగా నటిస్తున్నారు. అమ్మతారాయ్ అనే కొత్త నటి (గీతాదత్ చెల్లెలు) ఇందులో పరిచయం చేయబడుతుంది.

సంగీతాన్ని ఎస్. డి బర్మన్ సమకూర్చుతారు.

మొహబ్బత్ ఇస్కో కహతేహైం

దర్శక - నిర్మాత అక్తార్ మీర్జా "మొహబ్బత్ ఇస్కో కహతేహైం" అనే చిత్రాన్ని ప్రకాష్ స్టుడియోలో చిత్రీకరిస్తున్నారు.

దీనిలో నందా, శశికపూర్ ప్రధాన భూమికలను నిర్వహిస్తున్నారు. అన్వర్ హుస్సేన్, మోహన్ చోటీ, జగదీష్ కమల్ ప్రభృతులుకూడా వున్నారు.

సజన్ కీ గాలియాన్

పారిమిత్రీ కలర్‌లో తీస్తున్న "సజన్ కీ గాలియాన్"లోని కొన్ని ఘట్టాలను ఇటీవల చిత్రీకరించారు. ఈ షూటింగ్ కార్యక్రమంలో దేవానంద్, జహీదాలు పాల్గొన్నారు

సాధనా నాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి రాజ్ ఖోస్లా దర్శకుడు. శంకర్-జైకిషన్లు సంగీత దర్శకులు.

జహాఁమిలే ధర్తీ ఆకాశ్

నవరంగ్ పిక్చర్స్ వారి "జహాఁమిలే ధర్తీ ఆకాశ్" చిత్రం షూటింగ్ తిరిగి ఇటీవలే ప్రారంభమైనది.

రాజకుమార్, జీనారాయ్, రెహమాన్, పరోక్ ఖాన్, కబీరాజ్, కిషోర్‌సాహూ, శేఖర్ ఖోస్లాలు తారాగణంలో వున్నారు ఈ చిత్రానికి సాహూ దర్శకుడు, ఖోస్లా నిర్మాత, మదన్ మోహన్ సంగీత దర్శకుడు.

అప్టికల్ ప్రింటర్

ప్రసాద్ ప్రొడక్షన్స్‌వారు చాలా ఖరీదైన కొత్త రకం "ఆప్టికల్ ప్రింటర్"ను తెప్పించారు. ఇది మద్రాసులో వుంది, అనేకరకాల ట్రిక్‌షాట్లనూ, గమ్మత్తులనూ ఈ ప్రింటర్ సహాయంతో అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చును. ఎక్కడో హిమాలయ పర్వతాలమీద షూటింగ్ జరుపకుండా మనకొన్నవారు-తారలనూ ఇతర సాంకేతిక వర్గాన్ని అక్కడికి తీసుకువెళ్ళకుండానే - ముందుగా ఆ పర్వత ప్రాంతాన్ని మామూలుగా షూటింగ్ చేసుకొనివచ్చి స్టూడియోలో 'వల్లగుడ్డ' ముందు నటీనటులను నిలబెట్టి నటింపజేసి, ఈ ప్రింటర్‌ద్వారా రెంటినీ కలుపవచ్చును కలిపితే హిమాలయపర్వతాల మీదనే నటించినట్టుగా కనిపిస్తుంది. రెండింటినీ కలిపినట్టుగా ఎక్కడా ఏ కోణాన కూడా తెలియదట! ఈ పద్ధతికి ఇప్పటికే బాక్ ప్రొజెక్షన్ ఏర్పాటు వున్నది. ఐతే అందులో కొంత తెలిసే అవకాశం వున్నది. ఇక ఎన్ని రకాల ట్రిక్స్‌ను కావాలనుకుంటే అన్ని రకాల ట్రిక్స్‌నూ అద్భుతంగా తీసుకోవచ్చును. దీనివల్ల అంతరాత్మ కూడా వుండదట! చూసేవారికి ఏ మాత్రం తెలియనీకుండా - ఈ యంత్రం - గాలిలో ప్రవంచాన్ని ఎగిరింప జేస్తుంది - భూమ్యాకాశాలను కలుపుతుంది - అత్యద్భుతాలను సాధిస్తుంది! ఇటువంటి ప్రింటర్ యావద్భారత దేశంలోనూ ఇదొక్కటే!! ఈ యంత్రం వచ్చిందని దీనివల్ల బహుమందమైన అద్భుతాలు చేయవచ్చునని - పరిశ్రమలోని వారంతా అనుకొంటున్నారు.

రాజలక్ష్మివారి "బందిపోటు"లో రామారావు, రేలంగి

ఛాయల్ స్టుడియోస్‌వారి "దేవసుందరి"లో దృశ్యం

వి. ఆర్. పిక్చర్స్‌వారి గుమ్మాలో మాలాసిన్హా, సునీల్‌దత్

"వికసించిన సౌందర్యం"

పూల మొక్కలపై ఫిల్మ్ శాఖ డాక్యుమెంటరీ చిత్రం

ఫిల్మ్ శాఖ తీసిన "వికసించిన సౌందర్యం" అనే డాక్యుమెంటరీ చిత్రం జూలై 6 వ తేదీన దేశవ్యాప్తంగా విడుదల అయింది. ఇది కలర్‌మన్ కలర్ చిత్రం.

భారత దేశంలో ఎక్కువ జనాభా ఉండే నగరాలలో బాటల కిరువైపుల పూల మొక్కల పెంపకం ఎంత అవసరమో ఈ చిత్రంలో చూపబడింది.

ప్రకృతి కాంతకు పూలు, చెట్లు సహజమైన అలంకరణలు. నగరాల శోభ పెంపొందింపచేయడానికి ఇవి ఎంతో ఉపకరిస్తాయి. కనుల పండుగ చేసే రకరకాల పూలు, పూల మొక్కల మనోహర దృశ్యాలు ఈ చిత్రంలో చూపారు.

కొత్త భారతీయ వార్తా చిత్రం

జూలై 6వ తేదీన దేశ వ్యాప్తంగా విడుదల అయిన భారతీయ వార్తాచిత్రంలో బొంబాయి కలకత్తా, ఢిల్లీ, మద్రాసు నగరాలలో పలు భాషలలో నిర్మింపబడానికి సన్నాహాలు చేస్తున్నారు. రెండు చిత్రాలనూ ఇవ్వత్యగా తెల్పించే జాతీయ పెటిట్స్ సర్వీసుకు ప్రారంభైరక్షణ చేస్తారని తెలుస్తున్నది.

భోత్సవం దృశ్యాలు నిజాంలో అఖిల భారత పశు ప్రదర్శనం, పూరీలో జగన్నాథస్వామి రథోత్సవాలు, అహమ్మదాబాదులో పురాతన సంఘువారి మ్యూజియంలో వస్తు చిత్రాల దృశ్యాలు వున్నాయి,

బొంబాయి లిటిల్ బాలే నాట్య బృందం

లెబనాన్, రష్యాలలో ప్రదర్శనలు

1963 జూలై-ఆగస్టు మాసాలలో లెబనాన్, రష్యా దేశాలలో నాట్య ప్రదర్శనలు యిచ్చే నిమిత్తం బొంబాయికి చెందిన లిటిల్ బాలే నాట్యబృందం ఆ దేశాలకు బయలుదేరి వెళ్ళింది. ఈ బృందంలో 25 మంది సభ్యులు ఉన్నారు.

ఈ నాట్య బృందం పర్యటనను కేంద్ర ప్రభుత్వ శాస్త్ర పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తున్నది ఈ బృందం జూలై 4 వ తేదీనుంచి 14వ తేదీ వరకు బీరుట్ నగరంలో నాట్య ప్రదర్శనలు యిస్తుంది. అటు తర్వాత జూలై 18 వ తేదీన మాస్కో చేరుకొని ఒక నెలరోజులు రష్యాలో ఉండి మాస్కోలోను రష్యాలో ఇంకా ఇతర నగరాలలోనూ నాట్య ప్రదర్శనలు యిస్తుంది.

పి ఏ పి వారి "కలగోతాలు" చిత్రాన్ని ప్రసాద్ ప్రొడక్షన్స్ వారు హిందీ, తమిళ కలకత్తా, ఢిల్లీ, మద్రాసు నగరాలలో పలు భాషలలో నిర్మింపడానికి సన్నాహాలు చేస్తున్నారు. రెండు చిత్రాలనూ ఇవ్వత్యగా తెల్పించే జాతీయ పెటిట్స్ సర్వీసుకు ప్రారంభైరక్షణ చేస్తారని తెలుస్తున్నది.

ఆర్. ఆర్. పిక్చర్స్‌వారు-వారి "పెరియవర్ ఇరత్తుపేట్"ను తెలుగులోనిర్మించబోతున్నారని, రామన్న దర్శకత్వం వహిస్తారని, రామారావు ప్రధాన పాత్ర ధరిస్తారని తెలుస్తున్నది.

వి. ఎస్. ఎస్. ఫిలిమ్స్‌వారి "జ్ఞానేశ్వర్"లో ఒక సన్నివేశం

బాలల చలన చిత్ర సంఘం కొత్త నియమావళి

బాలల చలనచిత్ర సంఘం నిబంధనావళి: గతానుభవం దృష్ట్యా జాగ్రత్తగా సమీక్షించిన అనంతరం ఈ సంఘం మరింత సమర్థంగా పనిచేయగలగడానికి వీలుగా నియమాలను సవరించాలని సంఘ కార్యనిర్వాహక సమితి నిర్ణయించింది.

1963 ఏప్రిల్ 27వ తేదీన ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన యీ సంఘ సర్వసభ్య సమావేశంలో సవరించిన నియమావళి ఆమోదించబడింది. భారతప్రభుత్వ ఆమోదంతో యీ నియమాలు 1963 మే 30 వ తేదీన అమలులోకి వచ్చాయి.

ఈ నియమావళి క్రింద యీ క్రింద పేర్కొన్న సంఘాలు ఏర్పాటు చేయబడతాయి.

(1) సర్వసభ్య సంఘం, (2) కార్యనిర్వాహక సమితి, (3) ఆర్థిక విషయాల సంఘం, (4) చలన చిత్ర నిర్మాణ సంఘం.

ఈ సంఘం కి అధ్యక్షుని, సర్వసభ్య సంఘం సభ్యులనూ భారత ప్రభుత్వం నియమిస్తుంది, వారి పదవీ కాలపరిమితి మూడు సంవత్సరాలు,

సర్వసభ్య సంఘంలో సభ్యులు వీరు:

1. బాలల చలన చిత్ర సంఘాధ్యక్షులు (మరొకరు నియమితులయ్యేవరకూ కేంద్ర సమాచార, రేడియో శాఖా మంత్రి ఈసంఘానికి అధ్యక్షులుగా వుంటారు)

2. కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖల ప్రతినిధులు.

3. శ్రీయుతులు బి.ఆర్. చోప్రా, తపన్ సిన్హా, పి. డి దేశపాండే, శ్రీమతి కుందన్ జె మెహతా, డాక్టర్ కె. సి. ఖన్నా, అపూర్వకుమార్ ఖండా, చిదానంద దాస్‌గుప్తా కె వి జగన్నాథన్, ఎ. వి. మెయ్యప్పన్, బి ఎన్. రెడ్డి, గురుదత్.

బాలల చలన చిత్ర సంఘం సొసైటీల రిజిస్ట్రేషను చట్టం క్రింద నమోదు చేయబడిన సంస్థ 1955 మే నెలలో ఈ సంఘం ఏర్పాటు చేయబడింది. బాలలకూ, యువకులకు విజ్ఞాన ప్రదాయకమైన చలన చిత్రాల నిర్మాణానికి సహాయపడడం, వాటి నిర్మాణం, పంపిణీ, ప్రదర్శన, ఈకార్యకలాపాలను సమన్వయపరచడం ఈ సంఘం ప్రధాన విధులు.

ఈ సంఘం ఇంతవరకూ 31 చిత్రాలను నిర్మించింది. బాలల చిత్రాలు ప్రజాదరణ పొందేటట్టు కృషి చేసింది. సంఘం కార్యకలాపాలను, నిధులనూ సర్వసేధించే బాధ్యత కార్యనిర్వాహక సమితిది.

ఈ సంఘం నిర్వహణ తీరును గురించి సమర్పణలు రావడంవల్ల, ఈ సంఘం నిర్వహణ తీరును దర్యాప్తు చేసి, ఈ సంఘం మరింత సమర్థంగా పనిచేసేందుకు, సూచనలు చేసేందుకు గాను ఈ సంఘ కార్యనిర్వాహక సమితి కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వ శాఖకు చెందిన ముగ్గురు అధికారులతో ఒక ఉపసంఘాన్ని నియమించింది.

గుమ్రా

వెనిస్ చలన చిత్రోత్సవాలకు పంపడానికి నిర్ణయం

ప్రముఖ హిందీ చిత్రనిర్మాత బి. ఆర్. చోప్రా తీసిన "గుమ్రా" చిత్రాన్ని వెనిస్‌లో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు పంపడానికి నిర్ణయించారు. ఈ చిత్రోత్సవాలు ఆగస్టు 28వ తేదీనుంచి సెప్టెంబర్ మూడవ తేదీవరకు జరుగుతాయి.

ఉత్సవాలలో ప్రదర్శింపడానికి వీలుగా చిత్రాన్ని కుదించి ప్రింటు సైటిల్స్‌తో పొందుపరిచారు.

త్వరలో ఆంధ్రలో విడుదల

గుమ్రా చిత్రాన్ని శ్రీ దుర్గా పిలిం డిస్ట్రిబ్యూటర్స్ ఆగస్టు నెలారంభంలో ఆంధ్రప్రదేశ్‌లో విడుదల చేయనున్నారు. ఆశోక్‌కుమార్, మాలాసిన్హా, సునీల్‌దత్ ప్రభృతులు నటించిన ఈ చిత్రానికి దర్శకుడు బి. ఆర్. చోప్రా. సంగీత దర్శకుడు రవి.

పి. ఏ. సి. వారి "సుకీర్తన"లో ఒక ముఖ్య సన్నివేశం

"చైనా ప్రమాదం అగ్నేయాసియాకే పరిమితం కాదు"

—కలకత్తాలో చెస్టర్ బౌల్స్ స్పష్టీకరణ

కలకత్తా, జూలై 17—

చైనా అగ్నేయాసియా దేశాలకు మాత్రమేగాక ప్రతి ఒక్కరికీ ప్రమాదకారిగా పరిణమించిందని ఇండియాలో అమెరికా రాయబారిగా నియమితులైన చెస్టర్ బౌల్స్ నేడిక్కడ ఉద్ఘాటించారు

చైనా ప్రతి ఒక్కరికి సవాల్ అని తాను భావిస్తున్నానని, చాలాకాలం క్రితమే తాను ఈ నిర్ణయానికి వచ్చానని ఆయన అన్నారు.

శ్రీ బౌల్స్ కొన్ని అగ్నేయాసియా దేశాలను సందర్శించి నేడిక్కడకు వచ్చిన సందర్భంలో డమ్‌డమ్ విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక రంగాలలో అభివృద్ధి రావలసిందని ఆయన అన్నారు 18 మాసాలక్రితం తాను ఈ ప్రాంతం సందర్శించి నప్పటికంటె ఇప్పుడుఅనేక మార్పులు జరిగినవని ఆయన చెప్పారు

తమ, తమదేశాలఆర్థికాభివృద్ధికి, అభివృద్ధి కార్యక్రమాలకు తమకుఅవసరమైన విధానాలను అవలంబించాలన్న విషయం ఆగ్నేయ ఆసియా దేశాలవారు గుర్తించినట్టు తాను భావిస్తున్నానని ఆయన అన్నారు

ఒక ప్రశ్నకు బౌల్స్ సమాధానమిస్తూ ఇండియా ఆర్థికాభివృద్ధికి తాము చేయగలిగిన సహాయమంతా చేస్తామని, ఉభయ దేశాల మధ్య సదవగాహన పెంపొందడానికి తాము కృషి చేయగలమని అన్నారు

ఇండియా ప్రజాస్వామ్య పద్ధతులలో అభివృద్ధి చెందడానికి వీలుగా తాము నాయకత్వానికి తోడ్పడగలమని ఆయన ఉద్ఘాటించారు

ఇండియావల్ల అమెరికా వైఖరి మారడానికి గల అవకాశాలను గురించి వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు

అయితే విదేశ దురాక్రమణను ఇండియా ఎదుర్కొనడం వల్ల కొత్త దృక్పథంతో ఆలోచించవలసిన అవసరం ఏర్పడిందని ఆయన అన్నారు.

ఇండియాలో లౌకిక వైఖరులు వర్ధిల్లుతాయని ఆయన చెప్పారు ఇండియా పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తుల పెరిగితే పెరిగినవని ఆయన అన్నారు. ఇండియా అమెరికాల ప్రజల మధ్య గొప్ప సదవగాహన ఏర్పడిందని బౌల్స్ అన్నారు.

న్యూఢిల్లీలో ఘనస్వాగతం

చెస్టర్ బౌల్స్ నేడు న్యూఢిల్లీ వచ్చినప్పుడు విమానాశ్రయంలో ఆయనకు ఘనస్వాగతం చెప్పారు

విమానాశ్రయానికి వచ్చిన వారిలో శ్రీయుతులు ఎస్. కె. దెబర్టీ, అమెరికా దౌత్య కార్యాలయోద్యోగి శ్రీ ఇ ఎల్ తక్నస్, బ్రిటన్ హైకమిషనర్ వర్ పాల్‌గార్ లూస్ ప్రభృతులు వున్నారు

పాలం విమానాశ్రయంలో శ్రీ బౌల్స్ పత్రికల వారితో మాట్లాడుతూ ఈ పదవిని తాను అత్యుత్సాహంతో ఆహ్వానించానని చెప్పారు. ఈ క్లిష్ట పరిస్థితులలో ఇండియా అభివృద్ధికి తాను చేయగల సహాయమంతా చేయగలమని ఆయన అన్నారు

ఇండియాకు అమెరికా సహాయాన్ని కొనసాగించగలదని ఆశించడంలో పొరపాటు లేదని ఆయన ప్రకటించారు.

1951 లో శ్రీ బౌల్స్ ఇండియాకు రాయబారిగా వచ్చారు. ఆయన అప్పుడు 18 మాసాలపాటు ఆ పదవిలో వున్నారు.

శ్రీ బౌల్స్ తన నియామక పత్రాలను 19 వ తేదీన రాష్ట్రపతికి సమర్పించగలరని అనుకొంటున్నారు

ఆయనను తీసుకొని వస్తున్న అమెరికా వైమానిక దళానికి చెందిన విమానం అనుకొన్న కాలం కంటె 120 నిమిషాలు ఆలస్యంగా ఇక్కడకు చేరింది. ఆయనకు స్వాగతం చెప్పినవారిలో ఇండో-అమెరికా మైత్రి సంఘం సభ్యులుకూడా వున్నారు. ఆ సంఘం సభ్యులలో ఒకరు సభ్యులు శ్రీ బౌల్స్‌కు "హల్వా" టిన్ బహూకరించారు

ఇండియాలో జరుగుతున్న అభివృద్ధిని స్వయంగా చూసే మహదవకాశం తనకు కలిగిందని, గత దశాబ్దంలో ఇండియా పురోగమించిందని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

ఇండియాను ఆదుకోవడం చేయడంలోను, రాజకీయ సుస్థిరతకు ఇక్కడ జరుగుతున్న కృషిని తాను గమనిస్తూనే వున్నానని ఆయన అన్నారు.

ఇండియా ప్రజాస్వామ్య పద్ధతులలో తన లక్ష్యాలను సాధించగలదని తాను ఆశిస్తున్నామని బౌల్స్ చెప్పారు.

శ్రీ హరిదేవ్ జోషి

రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తిరిగి ఎన్నిక

జైపూర్, జూలై 17—శ్రీ హరిదేవ్ జోషి రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా తిరిగి నేడు ఎన్నికైనారు. ఆయనకు 175 ఓట్లు రాగా ప్రత్యర్థికి 25 ఓట్లు మాత్రమే వచ్చినవి.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో గందరగోళ పరిస్థితి

ఆహార సమస్య పై చర్చ సందర్భంలో

కలకత్తా, జూలై 17—పశ్చిమ బెంగాల్ శాసనసభలో నేడు తీవ్ర గందరగోళ పరిస్థితులు ఏర్పడినవి

రాష్ట్రంలో ఆహార పరిస్థితి గురించి సభవారు రెండు రోజుల చర్చను ప్రారంభించిన సందర్భంలో సభ్యులు బల్లలను మోదడం కాగితాలను గాలిలోకి విసరడం "ఇంక్విలాబ్ జిందాబాద్" వంటి వినాదాలు చేయడం ప్రారంభించారు.

అరగంట తర్వాత ఈ గందరగోళ సమసిపోయింది

ప్రభుత్వ ఆహార విధానానికి నిరసనగా అసెంబ్లీ ఆవరణలో నిన్నటినుంచి నిరశన వ్రతం కొనసాగిస్తున్న 27 మంది ప్రతిపక్ష సభ్యులుకూడా సభా కార్యక్రమంలో పాల్గొన్నారు

నేటినుంచి నిరాహారదీక్షలో పాల్గొనడానికి తాముకూడా నిశ్చయించుకొన్నామని కమ్యూనిస్టుపార్టీ సభ్యులు ప్రకటించారు.

రష్యా, చైనాలలో కూడా ప్రభుత్వ ఆహార వాణిజ్యం జయప్రదం కాలేదని కాంగ్రెసు సభ్యుడు డాక్టర్ పి. వి. సుందర్ పేర్కొన్నప్పుడు ఈ గందరగోళం ప్రారంభమైనది ఆయన అలా చెప్పిన వెంటనే అనేక మంది ఫార్వర్డ్‌బ్లాక్ సభ్యులు ముందుకు దూకి ఇతర దేశాలలో ఏమి జరిగిందీ తాము వినదలచుకోవలేదని అన్నారు.

డాక్టర్ సుందర్ ప్రసంగం వినబడకుండా సభ్యులు కేకలువేశారు. తర్వాత డాక్టర్ సుందర్ ఒక కాగితాన్ని విసిరివేశారు.

ఆ పత్రం గత ఎన్నికలలో రాష్ట్రంలో వామపక్షాల సంఘటన వారు రూపొందించిన ఎన్నికల ప్రణాళిక అని తెలియవచ్చింది.

కిందటి జనరల్ ఎన్నికల సందర్భంలో ఆరోపించిన క్రిమినల్ కేసులలో ఉపసంహరించుకొనడానికి బీహార్ ప్రభుత్వం నిశ్చయించినట్టు పాట్నా వార్త.

డాక్టర్ రాధాకృష్ణన్‌తో ప్రధాని నెహ్రూ భేటి

మంత్రివర్గంలో మార్పులను గురించి నేడో, రేపో ప్రకటన జరగవచ్చునట

న్యూఢిల్లీ, జూలై 17—ప్రధాని నెహ్రూ నేటిరాత్రి రాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో గంటకు పైగా చర్చలు జరిపారు

గత కొద్ది రోజులుగా తన మంత్రివర్గ సభ్యులతో జరుపుతున్న చర్చల దృష్ట్యా కేంద్ర మంత్రివర్గంలో చేయవున్న మార్పులకు ఆయన రూపు తుదిరూపు మిచ్చినట్టు ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు

ఈ విషయంలో ప్రధాని నెహ్రూ, రేపు గాని, ఎల్లుండిగాని ఒక ప్రకటన చేయవచ్చు

ప్రధాని నెహ్రూను నేడు కలుసుకొన్న వారిలో ఉత్తర ప్రదేశ్ న్యాయ శాఖామంత్రి సయ్యద్ అలీజహీర్ కూడా వున్నారు ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలను గురించి నేడు ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో ఆటవిక జాతుల సాంస్కృతిక పరిశోధక, శిక్షణ సంస్థను శ్రీ యు. ఎన్. దేబర్ ఇటీవల సందర్శించినప్పటి చిత్రం

రాష్ట్రంలో వైద్యుల కొరత నివారణ

ఆరేళ్లలో సాధ్యపడగలదని ముఖ్యమంత్రి వెల్లడి

శ్రీకాకుళంలో జిల్లా 'హెడ్ క్వార్టర్స్' ఆసుపత్రి భవనాలకు శ్రీ సంజీవరెడ్డి చే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) శ్రీకాకుళం, జూలై 17—

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న ఇక్కడ జిల్లా 'హెడ్ క్వార్టర్స్' ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తూ, ఏటా ఎనిమిది వేలమంది డాక్టర్లను తయారు చేస్తూ, రాష్ట్రంలో ఎనిమిది వైద్య కళాశాల లుండడం గర్వకారణమని, ఆరు లేక ఏడేండ్లలో వైద్యుల కొరత పూర్తిగా తీరగలదని తెలియజేశారు.

అవతి కాలంలో రాష్ట్రంలో వైద్యుల కొరతతీరి దామాషాను 60 వేల మంది జనాభాకు వైద్యసౌకర్యాలుకల్పించేమితిఆరోగ్య కేంద్రాలలో కర్రదు లేక ముగ్గురు డాక్టర్లు చొప్పున నియమింపబడగలరని ఆయన చెప్పారు.

ఈ ఆసుపత్రికి తాను శంకుస్థాపనచేసి మాత్రమే ఊరుకొనదలచలేదని, మూడేండ్లలో ఈ జిల్లా కేంద్ర ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయేటట్టు చూడగలమని వాగ్దానం చేశారు

జిల్లా ఆరోగ్య శాఖాధికారి చెప్పినట్టు "అంబులెన్స్ వ్యాన్" అవసరమేనని అది సమకూర్చి చేయబడగలదని ఆయన తెలియజేశారు.

250 పడకలతో నిర్మింపబడ్డ ఈ ఆసుపత్రికి పది లక్షల రూపాయలు పైగా ఖర్చుకాగలదని భావించబడుతున్నది.

డాక్టర్ కోర్సు చదవడం చాల వ్యయంతో కూడుకొన్నదని డాక్టర్ అవడంకంటె ఎం.ఎల్.ఎ. అవడం తేలిక అని శ్రీ సంజీవరెడ్డి ఈ సభలో పేర్కొన్నారు.

ప్రారంభంలో ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ ఖాదర్ స్వాగత వచనం సమర్పించారు.

శ్రీకాకుళం జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇ. జి. శాస్త్రి శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణను వివరిస్తూ నివేదిక సమర్పించారు.

తరువాత శ్రీ సంజీవరెడ్డి పాతపట్నం వెళ్ళి అక్కడ తాలూకా ఆఫీసు కొత్త భవనాలకు శంకుస్థాపనచేశారు.

అక్కడినుంచి ఆయన పర్లాకిమిడి వెళ్ళారు. అక్కడ మునిసిపల్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు స్వాగతం చెప్పారు.

మిల్లిపుట్టి పంచాయతి సమితి ముఖ్యమంత్రికి స్వాగతపత్రం సమర్పిస్తూ, 26 వేల ఎకరాల పల్లపు భూమి, అయిదు వేల ఎకరాల మెట్ట భూమికి నీటి సౌకర్యం కలిగించే మిలిపుట్టి రిజర్వాయర్ నిర్మాణాన్ని మంజూరు చేయాలని, పాతపట్నం నుంచి మిలిపుట్టికి వరసారి ఏడు మైళ్ళ రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసింది.

అయా శాఖల మంత్రులతో సంప్రతించగలనని ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు.

నేటి ఉదయం శ్రీ సంజీవరెడ్డిని శ్రీయుతులు దళ్లా నరసింహం, రొక్కం లక్ష్మీనరసింహం దొర, పుల్లెల సీతారామయ్య, కందుకూరి నారాయణరావు, కె. పున్నయ్య ప్రభృతులు కలుసుకొని శ్రీకాకుళంలో న్యాయవాదులకు "బార్‌రూమ్" నిర్మాణాన్ని కోరడం మొదలైనవి సమర్పించారు.

దానిని న్యాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకొనితగాగలని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

తరువాత శ్రీ సంజీవరెడ్డి గుళవల్లి వెళ్ళి అక్కడ శ్రీ సనపాల అప్పారావు ప్రభృతులు నిర్మించిన జిల్లా పరిషత్ హైస్కూల్ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు.

హీరమండలంలో పంచాయతి కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేసిన అనంతరం పాలకొండ, కురుపాం సందర్శించారు.

తరువాత శ్రీ సంజీవరెడ్డి పార్వతీపురం వెళ్ళి అక్కడ సమితి సభ్యుల సమావేశంలో ప్రసంగించి అనంతరం బొబ్బిలి వెళ్ళారు

ఆయనరేపు ఉదయం బొబ్బిలినుంచి విజయనగరం వెళ్ళి అక్కడనుంచి ఢిల్లీ వెడతారు.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ సంక్షోభం

శ్రీ అల్గూ రాయ్‌శాస్త్రి రాజీనామా చేయాలని ముఖ్యమంత్రికోరినందువల్ల ఏర్పడేసూచన

లక్నో, జూలై 18—

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్తా, ఆటవీశాఖా మంత్రి శ్రీ అల్గూరాయ్‌శాస్త్రిని రాజీనామా చేయవలసిందిగా కోరడంతో రాష్ట్ర మంత్రివర్గంలో సంక్షోభం ఏర్పడే సూచనలు కానవస్తున్నవి

రాజీనామా చేయవలసిందిగా కోరుతూ తాను గైకొన్న వైఖరి దృష్ట్యా తనను రాజీనామా యివ్వవలసినదిగా కోరడం జరుగుతున్నదని శ్రీ శాస్త్రి ముఖ్యమంత్రికి ముఖ్య మంత్రి వద్ద మంచి శ్రీ శాస్త్రికి నిన్న రాత్రి లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది

శ్రీ శాస్త్రిపై వచ్చిన ఆరోపణల దృష్ట్యా ప్రాసిన లేఖలో తెలిపారట

ఆయనను రాజీనామా చేయవలసిందిగా కోరినట్టు తెలుస్తున్నది.

శ్రీ శాస్త్రి నేడు గవర్నర్ శ్రీ విశ్వనాథ్ దాస్‌ను నాలుగుసార్లు కలుసుకొన్నారు ఆయన ఈ విషయాన్ని గురించి చర్చించినట్టు భావించబడుతున్నది

ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్తాకూడా రెండుసార్లు గవర్నర్‌ను కలుసుకొన్నారు

అయితే గవర్నర్‌తో సమావేశానంతరం పత్రికలవారిని కలుసుకొనడానికి ఆయన నిరాకరించారు

గవర్నర్‌ను పి టి ఐ విలేకరి ఇంటర్వ్యూ చేయగా పరిస్థితి క్లిష్టంగా వున్నదని, రాజీనామా సంప్రతింపులు సాగుతున్నవని, అయితే అవి ఇతరులకు తోడ్పడలేదని చెప్పారు.

మంత్రి మండలిలో ప్రతికూల వర్గం సభ్యులు నేడు సమావేశమై శ్రీ శాస్త్రిని రాజీనామా చేయవలసిందిగా కోరినందువల్ల ఏర్పడిన పరిస్థితి గురించి చర్చించారు.

ముఖ్యమంత్రితో శ్రీ శాస్త్రి అభిప్రాయ భేదాలు కారణంగానే ఇది జరిగిందని వృద్ధ మౌతున్నదన్న ఏకాభిప్రాయానికి వారు వచ్చారు.

ఈ సమావేశానికి హాజరైన కొందరు సీనియర్ కాబినెట్ మంత్రులు, ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్తలు, శ్రీ గుప్తా అభిప్రాయానికి వ్యతిరేకంగా జూలై 8, 9 తేదీలలో సమావేశమైన పి సి సి. కార్యవర్గం 13 మంది కాంగ్రెస్ కార్యకర్తలను బహిష్కరించిన తరువాత తన రాజకీయ ప్రతికక్షులను తొలగించే విధానాన్ని శ్రీ గుప్తా అవలంబించారని అభిప్రాయపడ్డారు.

ఆరోపణలపై శ్రీ శాస్త్రి వివరణ

ఉత్తర ప్రదేశ్ అటవీ శాఖామంత్రి శ్రీ అల్గూరాయ్ శాస్త్రి తన మంత్రి పదవికి రాజీనామా యివ్వలేదని. అయితే ముఖ్యమంత్రి లేఖకు జవాబుయిస్తూ, తనపై మోపబడిన ఆరోపణలు దురుద్దేశంతో చేయబడినవని, అవి సహేతుకంకాదని వివరించారని తెలుస్తున్నది.

సి. సి. సి. కార్యవర్గ సమావేశంలో

ఇటలీలో ఆశ్రయం కోరిన రష్యన్ పౌరుడు

మిలాన్ జూలై 17— మాన్యుల్ లూయిస్ వాన్ వార్టబర్గ్ అనే ఒక రష్యన్ పౌరుడు ఇటలీలో రాజకీయ ఆశ్రయాన్ని కోరినట్టు విన్న రాత్రి ఇక్కడ పోలీసులు తెలియజేశారు

ఈ వ్యక్తి రెండురోజుల క్రితం మాస్కోలో బయలుదేరాడట. ఆయన ఒక సోవియెట్ విమానంలో దొంగతనంగా ప్రయాణం చేశాడట.

ఈ రష్యన్ పౌరుని వయస్సు 60 మేళ్ళు. ఆయన మానసిక వైద్య నిపుణుడు.

తన భార్య, పిల్లలు మాస్కోలోనే వున్నారని ఆ వ్యక్తి చెప్పినట్టు పోలీసులు వెల్లడించారు.

ఈ వ్యక్తి జెనీవాలో విమానం దిగినప్పుడు తప్పించుకున్నాడట. స్విస్ అధికారులు తనకు ఆశ్రయ మివ్వడానికి నిరాకరించగా ఇటలీ వచ్చాడట.

చండీఘర్ వద్ద విమాన ప్రమాదంలో ఆరుగురి దుర్మరణం

న్యూఢిల్లీ, జూలై 17—

చండీఘర్ వద్ద నిన్న సంభవించిన విమాన ప్రమాదంలో ఆరుగురు భారత వైమానికదళం అధికారులు మరణించారు.

ఈ విమాన ప్రమాదంలో మరణించిన వారి పేర్లు ఇవి: స్క్వాడ్రన్ లీడర్ ఆర్. పి. వశిష్ట, ఫ్లయిట్ లెఫ్టినెంట్ పి ఎ. మ్యానెల్, ఫ్లయింగ్ ఆఫీసర్ బి. ఎస్. పురి, ఫ్లయింగ్ ఆఫీసర్ కె ఆర్. కుషిక్, వారంట్ ఆఫీసర్ గురుదయాళ్ సింగ్, ఫ్లయిట్ సార్జెంట్ కె. సి. కోదర్.

వీరి కుటుంబాలకు ఈ వార్త తెలియపరచినట్టు రక్షణ మంత్రిత్వ శాఖ వారి చేసిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

ఈ ప్రమాదంపై దర్యాప్తుకు ఉత్తర్వు చేయబడింది.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం:

పాక్షిక ఒప్పందంపై మాస్కో చర్చలలో పురోగతి

నిర్దిష్ట సమస్యలపై సంయుక్త కార్యాచరణ సాధించడానికి యత్నిస్తానని శ్రీ లోహియా వివరణ

లక్నో, జూలై 17— నిర్దిష్ట సమస్యలపై సంయుక్త కార్యాచరణ సాధించడానికి తాను యత్నించగలనని సోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ రామమోహన్ లోహియా నిన్న ఇక్కడ తెలిపారు.

నిర్దిష్ట సమస్యలపై ఒక కార్యక్రమం రూపొందించడం జరుగుతుందని, ఈ కార్యక్రమ లోని ఏ అంశం విషయంలోనైన ఏ పార్టీ అయిన బలపరచ వచ్చునని, తన సహకారాన్ని అందజేయవచ్చునని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో భాషా సమస్యధరల విధానం, ఆవసిక్కు సమస్యలు వుండగలవని ఆయన తెలిపారు.

తన కార్యక్రమాన్ని బలపరచిన వారి పార్టీ విధేయత, సిద్ధాంతాలతో తన వంబంధ లేదని, కొన్ని సమస్యలపై వ్యతంత్రపార్టీ బలపరచడం, మరికొన్ని సమస్యలపైకమ్యూనిస్టు పార్టీ తమతో చేతులు కలపడం జరగవచ్చునని మరి కొన్ని సమస్యలపై జనసంఘం తన సహకారాన్ని అందజేయవచ్చునని ఆయన వివరించారు.

తన పార్టీ విధానాలతో ఏకీభవించిన పార్టీలతో మీరు ఎందుకు చేతులు కలుపుతున్నారని ప్రశ్నించగా ఆయన జవాబు చెబుతూ మేము పార్టీలను సమాసం చేయడం లేదని. వాటిని కలపడం లేదని నిర్దిష్ట కార్యాచరణకు మాత్రమే తాము తమ తమ సహకారాన్ని అందజేయగలమని ఏ పార్టీ అయినా నిర్వహించే మంచి ఉద్యమాలకు తమ సహాయం యివ్వగలమని అన్నారు.

ఇంగ్లీషు భాషను అధికార భాషగా తొలగించాలనే ఉద్యమంతోను, ధరలను అదుపులో పెట్టాలనే ఆందోళనతోను జనసంఘం తన సహకారాన్ని అందజేయడం జరగవచ్చును. జనసంఘం, తనకు తెలియకుండానే సోషలిస్టుపార్టీగా మార్పు చెందుతున్నదని, ఈ ఉద్యమాలను వ్యతిరేకించిన పార్టీలకంటే ఇది ఉత్తమమని ఆయన అన్నారు.

ప్రస్తుతం అత్యయిక పరిస్థితి కొనసాగించడం అర్థ రహితమని, చైనాతో దౌత్య సంబంధాలు మనకు వున్నవని. కాగా అత్యయిక పరిస్థితి కొనసాగించడానికి కారణం కల్పించడం లేదని ఆయన అన్నారు.

హిట్లర్ యుద్ధం ప్రకటించిన అనేక మాసాల అనంతరం బ్రిటన్‌లో అత్యయిక పరిస్థితిని ప్రకటించారని, అప్పటికి ప్రెస్ కూడా పతనమయినదని ఆయన తెలిపారు.

తొలి వార్తలు

అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్యపై అమెరికా, బ్రిటన్, రష్యా ప్రతినిధుల మధ్య మూడవ రోజు చర్చలు నేడు ప్రారంభమైనవి. ఈ చర్చలు స్నేహపూర్వక వాతావరణంలోనే జరుగుతున్నవని పశ్చిమ రాజ్యాల పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

సోవియెట్ విదేశాంగ శాఖ భవనంలో జరుగుతున్న ఈ సమావేశానికి ముందుగా విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5-30 గంటలకు వచ్చారు. తర్వాత అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు హారిమన్, బ్రిటిష్ ప్రతినిధివర్గం నాయకుడు లార్డ్ హెయిల్‌షామ్‌లు ఆ భవనానికి వచ్చారు.

ఈ చర్చలు ఒక స్థాయికి చేరిన తర్వాత ప్రధాని కృశ్చెవ్ పాల్గొనే అవకాశం లేకపోలేదని అనుకొంటున్నారు.

రహస్యంగా మూడు రోజులు జరిగిన చర్చల అనంతరం విడుదలైన ఒక ప్రకటనలో వాతావరణం రోదసిలోను, జలగర్భంలో అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయమై కొన్ని నిబంధనలను రూపొందించే విషయంలో మూడు రాజ్యాల ప్రతినిధులు అభివృద్ధి సాధించినట్టు తెలియజేయ జరిగింది

మూడు రోజులు మాత్రమే చర్చలు జరిగిన అనంతరం అభివృద్ధి సాధించినట్టు వెలువడిన ప్రకటన. ఈ చర్చలు ప్రారంభ కావడానికి ముందు ఉభయ సభలలో వున్న ఆశాలాలాలను పటిష్టంచేసినట్టు పశ్చిమ రాజ్యాల పరిశీలకులు తెలియజేశారు.

తటస్థ సోవియెట్ యూనియన్ వ్యతిరేకించినందువల్ల ప్రస్తుతానికి అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంలో భూగర్భ పరీక్షలను చేర్చే అవకాశాలు కానరానందువల్ల ప్రస్తుతానికి అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధం కృషి పట్ల కేంద్రీకరించాలని మూడు రాజ్యాల వారు నిర్ణయించినట్టు కనబడుతున్నది.

వరస్పరం అసక్తికరమైన ఇతర విషయాలపై వీరు ఒకరి కొకరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసికొన్నట్టు ఈ ప్రకటన వివరించింది

ఇండో-సోవియెట్ మైత్రి

శాంతియుత సహజీవనానికి చిహ్నమని ప్రొఫెసర్ కబీర్ వివరణ

న్యూఢిల్లీ, జూలై 18— శాంతియుత సహజీవన సూత్రానికి ఇండో-సోవియెట్ మైత్రి చిహ్నమని కేంద్ర శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమయూన్‌కబీర్ మొన్న ఇక్కడ చెప్పారు.

శాంతియుత సహజీవన సూత్రాన్ని ఉభయ దేశాలు తమ ప్రధానమైన విధానంగా నిర్ణయించుకొన్నవని ఆయన చెప్పారు.

మాస్కోలో జరుగనున్న భారత జాతీయ ప్రదర్శనలో పాల్గొనడానికి వెళుతున్నవారి గౌరవార్థం మొన్న ఇక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రొఫెసర్ కబీర్ ప్రసంగిస్తూ ఇండో - సోవియెట్ మైత్రీ ఉభయదేశాల శాంతి అభ్యుదయాలకు హామీగా వుండగలదని అన్నారు.

మాస్కో ప్రదర్శనకు వెళుతున్న భారతీయ ప్రతినిధివర్గానికి అక్కడ మహా స్వాగతం లభించగలదని విశ్వసిస్తున్నానని అన్నారు.

ఇండియాలో కీలక పరిశ్రమలను స్థాపించడంలోను విద్యారంగంలో అభివృద్ధిని సాధించడంలోను, సోవియెట్ యూనియన్ చేస్తున్న సహాయానికి ఆయన తన కృతజ్ఞత తెలియజేశారు.

మాస్కోలో ఏర్పాటుకానున్న భారతీయ ప్రదర్శనలో భారతీయ జీవిత విధానం, పరిశ్రమలు, వ్యవసాయం సంస్కృతి, శాస్త్ర సాంకేతిక రంగాలకు చెందిన విశేషాలు ప్రతిబింబిస్తగలవని ప్రొఫెసర్ కబీర్ చెప్పారు.

మన దేశంలో విద్యారంగంలో రష్యా అందజేసిన సహకారం పేర్కొనదగినదని, ప్రస్తుతం రష్యాలో వెయ్యి మందికి పైగా భారతీయ విద్యార్థులు వివిధ విద్యా విషయాలలో అధ్యయనం చేస్తున్నారని, వారు త్వరలోనే స్వదేశానికి తిరిగి రాగలరని చెప్పారు.

ఉభయ దేశాల మధ్య గల సహకారం, సదవగాహనలు శాంతిని పటిష్టం చేయడానికి తోడ్పడ గల వన్నారు.

దక్షిణాఫ్రికాతో సంబంధాల రద్దు

సెనెగల్ ప్రభుత్వం నిర్ణయం

డకార్, జూలై 17— పోర్చుగల్‌తోను, దక్షిణ ఫ్రికాతోను అన్ని విధాలైన సంబంధాలను రద్దు చేసుకొనాలని సెనెగల్ ప్రభుత్వం నిన్న నిర్ణయించింది.

నిన్న మంత్రివర్గ సమావేశానంతరం జరిగిన ఒక ప్రకటనలో పోర్చుగల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకోవాలని సెనెగల్ నిర్ణయించినట్టు వెల్లడించబడింది.

పోర్చుగీస్, దక్షిణాఫ్రికాల నౌకలు, విమానాలు సెనెగల్ విమానాశ్రయాలకు, రేవులకు రాకుండా నిషేధించాలని కూడా సెనెగల్ ప్రభుత్వం నిర్ణయించింది.

పోర్చుగల్, దక్షిణాఫ్రికాల మంచి ఎలాంటి సరకులు సెనెగల్‌లోకి దిగుమతి కాకూడదన్న నిర్ణయం కూడా జరిగింది.

ఈ నిర్ణయాలు వెంటనే అమలుకు రాగలవు.

వైట్‌హౌస్ – క్రెమ్లిన్ సరాసరి సంబంధాలు

సోవియెట్ నిపుణులు తుది ఏర్పాట్లు చేస్తున్నారట

మాస్కో, జూలై 17 — వైట్‌హౌస్, క్రెమ్లిన్‌మధ్య "సరాసరి సంబంధాలు" నెలకొల్పే విషయమై రష్యన్ సాంకేతిక నిపుణులు తుది ఏర్పాటు చేస్తున్నట్టు నేడు సోవియెట్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఇక్కడ సెంట్రల్ టెలిగ్రాఫిక్ ఎక్స్ఛేంజిలో నలుగు టెలిటైప్స్, ఇతర పరికరాలను అమరుస్తున్నారు.

త్వరలో పూర్తి పరికరాలను వాషింగ్టన్ పంపుతారు.

అక్కడనుంచి మూడు ఉన్నుల బరువు గల అమెరికన్ పరికరాలు మాస్కో వచ్చినవి.

శ్రీ ఆర్. కె. నెహ్రూ బాన్ అగమనం

పశ్చిమ జర్మనీ విదేశాంగ శాఖ కార్యదర్శితో చర్చలు

బాన్, జూలై 17—ఇండియా విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ పారిస్ నుంచి నేడిక్కడకు వచ్చారు.

బెల్‌గ్రేడ్ వెళ్ళేముందు ఆయన ఇక్కడ మూడు రోజులు వుండవలసి వుంది.

శ్రీ నెహ్రూ నేడు జర్మన్ విదేశాంగ శాఖ కార్యదర్శి కార్ల్ కాస్పెర్ బెన్స్‌ను కలుసుకొన్నారు

పశ్చిమ జర్మన్ ప్రెసిడెంట్ హెన్రిక్ లూబ్కేను, సోషల్ డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్షుడు ఎరిక్ ఒలెన్ హార్‌ను కూడ వారంనాడు కలుసుకొంటారు.

దుక్కి ఇనుము ఉత్పత్తిలో బిలాయి కొత్త రికార్డు

బిలాయ్, జూలై 17— బిలాయి ఉక్కు కర్మాగారం నిన్న 4,218 టన్నుల దుక్కి ఇనుమును ఉత్పత్తిచేసి కొత్త రికార్డు సృష్టించింది.

జూలై 11 వ తేదీన ఈ ఫ్యాక్టరీ 4,161 టన్నుల దుక్కి ఇనుమును ఉత్పత్తి చేసిందని అధికార ప్రతినిధి ఒకడు చెప్పాడు.

రొడీషియా ఫెడరేషన్ రద్దు బిల్లు : కామన్స్‌సభ ఆమోదం

లండన్, జూలై 17—నల్ల క్రైస్తవం ఏర్పడిన రొడీషియా, న్యాసాలాండ్ ఫెడరేషన్ రద్దుకు అవకాశం కల్పించే బిల్లును నిన్నరాత్రి కామన్స్‌సభ ఆమోదించింది

ఈ బిల్లును లార్డ్స్ సభ ఆమోదించవలసి వుంటుంది.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, జూలై 17

ఓపెనింగ్	32.75
క్లోజింగ్	32.70

పెత్తందారు

"అనుచరులకు పని"

Telephone: 1343.

వృత్తులు కోల్పోయిన స్వర్ణకారులకు పన్నుల తగ్గింపు

రామచంద్రపురం తాలూకా సభలో అభ్యర్థన

రాజమండ్రి, జూలై 18— ఆకలిబాధతో అలమటిస్తున్న స్వర్ణకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ వృత్తులను కల్పించి ఆదుకోవాలని, బంగారు కంటోలు నిబంధనలను సంస్కరించాలని రామచంద్రపురం తాలూకా స్వర్ణకారుల సభలో విజ్ఞప్తి చేశారు.

రామచంద్రపురం జిల్లా పరిషత్తు ధర్మసత్రంలో ఇటీవల జరిగిన ఈ సభకు శ్రీ గానాలరాదాక్రిష్ణశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కొప్పూరి తాతారెడ్డి, కొల్లూరి ఉమామహేశ్వరరావు, ఎన్. నాగభూషణాచార్యులు, జి. లింగమూర్తి, పి. నరసింహాచార్యులు తదితరులు ప్రసంగించారు.

రామచంద్రపురంలో ఒక సహకార సంఘాన్ని స్థాపించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సభకు సుమారు పెయ్యిమంది ప్రతినిధులు వచ్చారు. శ్రీ కె. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

ఈ క్రింది వారితో తాలూకా స్వర్ణకారుల సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు గారోజులింగమూర్తి (అధ్యక్షులు), బొల్లోజు పి. భద్రుడు, కోరుమల్లి సత్యనారాయణ (ఉపాధ్యక్షులు), నల్లమాటు నాగభూషణాచార్యులు (ప్రధాన కార్యదర్శి), త్రివురారి సూర్యనారాయణ, కొత్తురి వీరేశలింగం, రాజాల మెట్టి బాబు (సహాయ కార్యదర్శులు), పుల్లేటికుర్తి నరసింహాచార్యులు (కోశాధికారి) కేశనకుర్తి సత్యనారాయణ (తాలూకా ఆర్గనైజర్), 30 మంది కార్యవర్గ సభ్యులు.

వృత్తులు కోల్పోయిన స్వర్ణకారులకు వృత్తిపన్ను, ఇంటిపన్ను రద్దు చేయాలని రామచంద్రపురం తాలూకా పురపాలక సంఘాలను కోరతూ తీర్మానించారు.

నాదస్వర విద్వాన్ వెంకటరత్నంగారికి సన్మానం ఏర్పాట్లు

ఒంగోలు, జూలై 18—సుప్రసిద్ధ నాదస్వర విద్వాంసులు శ్రీ మాచాడు వెంకటరత్నంగారికి ఒంగోలులో 1964 ఫిబ్రవరిలో గాని మార్చి ప్రారంభంలో గాని గొప్ప సన్మానం జరపాలని ఇక్కడ జరిగిన సన్మాన సంఘం సమావేశంలో నిర్ణయించారు. సన్మాన సభకు కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి గారిని, నాదస్వర తత్త్వవేత్త శ్రీ పి. ఆడుదం గారిని ఆహ్వానించడానికి ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సమావేశానికి డోలు విద్వాన్ శ్రీ ఈమని రామయ్య అధ్యక్షత వహించారు. గుంటూరు జిల్లా వాయిద్య బ్రాహ్మణ సంఘాధ్యక్షులు శ్రీ తూబాటి శ్రీరాములు సమావేశాన్ని ప్రారంభించారు.

నాదస్వర విద్యలో ఆంధ్రదేశంలో ప్రసిద్ధి చెందిన ముగ్గురు పల్లెటూరి శ్రీ మాచాడు వెంకటరత్నంగారు ఒకరని వీరి విద్యాదానం ప్రసిద్ధమైనదని, ఇట్టివారికి సముచితమైన సత్కారం ఇంతవరకు చేయలేకపోవడం శోచనీయమని, ఈ సంకల్పము నకు శ్రీ వెంకటరత్నంగారి శిష్యులు మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ అన్ని విధముల సహాయపడవలెనని పలువురు వక్తలు విజ్ఞప్తి చేశారు.

ఈ క్రింది వారితో సన్మాన సంఘం ఏర్పడింది. శ్రీయుతులు ఈమని రామయ్య (అధ్యక్షులు). గుంటూరు వెంకటస్వామి, జమ్ములపాలెం షేక్‌మీరా సాహెబ్ (ఉపాధ్యక్షులు) గుంటూరు నాగభూషణం (కోశాధికారి) వీరేపల్లి మాలకొండయ్య (కార్యదర్శి) పిడదూనూరు రంగయ్య కొత్తపల్లి షేక్ మీరా సాహెబ్ (సహాయ కార్యదర్శులు) మరికొందరు సభ్యులు

మంగళగిరి సమితి అధ్యక్షపదవికి కాంగ్రెసు అభ్యర్థి నియామకం

మంగళగిరి, జూలై 18— మంగళగిరి పంచాయతి సమితి కాంగ్రెసుపార్టీ సమావేశం కృష్ణానుపాలెం పంచాయతి అధ్యక్షులు శ్రీ పి. ప్రకాశరావు అధ్యక్షత క్రింద మొన్న నీరావుగారిలో జరిగింది.

19వ తేదీన జరుగనున్న సమితి అధ్యక్షపదవికి పోటీచేయడానికి తమ పార్టీసభ్యుడిగా శ్రీ ఎ. వి. లింగేశ్వరరావును నిర్ణయించారు.

వీరవాసరం శ్రీ రవీంద్రకళా సమితి

వీరవాసరం, జూలై 18— స్థానిక "శ్రీ రవీంద్ర కళా సమితి" వారి ప్రసిద్ధ వార్షికోత్సవం 10 వ తేదీన శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ప్రారంభంలో కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. నందా స్వాగతం చెప్పి వార్షిక నివేదిక సమర్పించారు.

శ్రీయుతులు నాగభూషణం, ఎస్. వి. రెడ్డి, ఎస్. ఎస్. కిషన్లాల్ గారలు నాటకమాడారు. నటీనటులు విశ్వకర్మ ధర్మాలను గురించి, కళల ప్రాముఖ్యాన్ని గురించి నివేదించారు. ఆనంతరం రవీంద్ర కళా సమితి వారు "జయం మనదే" అనే నాటికను ప్రదర్శించారు. శ్రీ ఆదినారాయణ వందన సమర్పణ చేశారు.

గుంటూరు-తెనాలి రైళ్లు

రేపల్లెవరకు పొడిగించాలని దక్షిణ రైల్వే వినియోగదారుల సలహా సంఘం సూచన

నర్సాపురంనుంచి భీమవరం మీదుగా విజయవాడకు సరాసరి బండిని నడపాలని కూడా తీర్మానం

అవనిగడ్డ, జూలై 18— విజయవాడ-గుంటూరు, గుంటూరు-మాచర్ల సెక్షన్‌ల మధ్య వేరు వేరుగా నడుస్తున్న బండ్లను కలిపి, సూటిగా ఒకే రైలు బండిని ఏర్పాటు చేయాలని ఇటీవల మద్రాసులో జరిగిన దక్షిణ రైల్వే వినియోగదారుల సలహా సంఘం సూచించింది.

410, 411 నెంబరుగల తెనాలి-గుంటూరు బండ్లను రేపల్లెవరకు పొడిగించాలనికూడా వీరు సిఫారసు చేశారు.

71, 72 నెంబర్ల బండ్లను బలభద్రపురం స్టేషన్‌లో విలీనాలని సూచించారు.

బందరు, విజయవాడల మధ్యనున్న ఎక్స్‌ప్రెస్ బండ్ల (నెం 49, 50)ను బందరు గుడివాడల మధ్య ఒక స్టేషన్‌లోను, గుడివాడ, సత్యనారాయణపురంల మధ్య ఒక స్టేషన్‌లోను, హెచ్చు ప్రయాణీకులవుంటుంటోంటే, ఆపాలనికూడా సమావేశంలో తీర్మానించారు.

నెం. 37, 38, 75, 76 బండ్లు వాల్తేరు, విజయవాడల మధ్య హెచ్చుకాలం నిలిపివేయకుండా సకాలంలో నడపాలని, రాయపూర్ నుంచి వచ్చే ప్యాసింజర్ బండికి నెం 76 వాల్తేరు-విజయవాడ ప్యాసి జరు బండికి నాల్తేరులో కనెక్షన్ ఏర్పాటు చేయాలని సూచించబడింది.

మద్రాసు మదురై, మద్రాసు-కలకత్తా, మద్రాసు-ఢిల్లీల మధ్య అవసరంగా ఎక్స్‌ప్రెస్ బండ్లను నడపాలని కూడా సమావేశం నివేదించింది.

సమావేశంలో చేయబడిన ఈ సూచనలన్నీ తన పాత్ర తెలియనిది కాదని, కనుక వారి కోరికలన్నింటిని ఆ యా మార్గాలద్వారా ప్రభుత్వం దృష్టికితెచ్చి తన్నక సమాధానం వచ్చేలా చేయగలనని వాగ్దానం చేశారు.

తరువాత శ్రీ గట్టా సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు

చిలకలూరిపేటలో "టవర్ క్లాక్‌కు" శంకుస్థాపన

చిలకలూరిపేట, జూలై 18— చిలకలూరిపేటలో పెద్ద రథశాలవద్ద ఆంధ్రప్రదేశ్ స్పీకర్ శ్రీ టి. సుబ్బారెడ్డి 16 తేదీన పంచాయతి టవరి క్లాక్‌కు శంకుస్థాపన చేశారు.

తర్వాత స్వతంత్ర మైదానంలో శ్రీ ఎం. సత్యన్నారాయణాచార్యులుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

పంచాయతి తరపున ప్రెసిడెంట్ శ్రీ గట్టా సూర్యనారాయణ స్వాగత వచనం సమర్పించారు. మండల కాంగ్రెస్ తరపున కార్యదర్శి శ్రీ అన్నం వెంకటేశ్వర్లు వినతి పత్రం సమర్పించారు.

శ్రీ వి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంచినీటి సరఫరా విషయములో ప్రభుత్వం వారు తగు శ్రద్ధ తీసికొని దానికి కావలసిన ఏర్పాట్లు త్వరలో పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

స్పీకరు శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వినతి పత్రంలో కోరిన విషయాలన్నీ సమంజసమైనవేనని. అయినప్పటికి అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తెచ్చి తన్నక సమాధానం వచ్చేలా చేయగలనని వాగ్దానం చేశారు.

తరువాత శ్రీ గట్టా సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు

శ్రీ శ్యామ్‌నాథ్ విశాఖపట్నం రాక

వివిధ సంస్థల సందర్శన

విశాఖపట్నం, జూలై 18 — కేంద్ర రేడియో, సమాచార శాఖల ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ 14 వ తేదీన ఇక్కడకు వచ్చారు. ఆయన సింహాచలం దేవస్థానం, హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రం, కాల్టెక్స్ నూనె శుద్ధి కర్మాగారం, ఆంధ్ర యూనివర్సిటీ ఓడల రేవు సందర్శించారు.

ఉపమంత్రికి యూనివర్సిటీవద్ద వైస్-చాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ, శ్రీ గోపాలరావు (ప్రిన్సిపాల్) ప్రొఫెసర్ టి. సర్వేశ్వరరావు ప్రభృతులు స్వాగతమిచ్చారు. ఉప మంత్రి నివిడ శాఖలను సందర్శించారు. శ్రీ శ్యామ్‌నాథ్ వెంట పంకవర్ల ప్రణాళిక ప్రాంతీయ ప్రచార శాఖాధికారి శ్రీ పి. ఎస్. వి. రావు, శ్రీ బావుర్రెడ్డి (ఆర్. డి. వో.) వున్నారు.

అంతకుముందు ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ తూర్పు రైల్వే సైనేషన్ వద్ద కలెక్టర్ శ్రీ కె. ఇ. విద్యాసాగర్ నౌకా నిర్మాణ కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హెచ్. సి. రావుత్ స్వాగత మిచ్చారు.

ఆంధ్ర యూనివర్సిటీ

ఎమ్. ఎస్. సి., బి. ఎస్. సి. ఆనర్సు డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూలై 18—1963 ఏప్రిల్‌లో నిర్వహించిన బి ఎస్ సి ఆనర్సు డిగ్రీ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లు ఈ క్రింద ప్రకటించ బడినవి.

బి. ఎస్ సి. ఆనర్సు డిగ్రీ పరీక్ష

పార్టు 2- బ్రాంచి 5- జియాలజి (మెయిన్)

ప్రథమ శ్రేణి : 1034 35 36 39 40 41 42 45 46

ద్వితీయ శ్రేణి : 1037 38 43 44 47.

తృతీయ శ్రేణి : ఎవరు లేరు.

ఎమ్. ఎస్ సి. డిగ్రీ పరీక్ష

బ్రాంచి - 5 జియాలజి (ప్రిలియస్)

1109 10 11.

[3 వ పేజీ తరువాయి]

ఇది రెడీపి. (శ్రీధర్ ఒక చిత్రాన్ని త్వరలో ముగించబోతున్నాడు) శివాజి గణేశన్‌తో పాటు, నరోత్తమ్ దేవి, జానకి, రామ్. ఆర్. రాధ నటిస్తున్నారు. దాదా మీరాసి దర్శకత్వం వహిస్తున్నాడు కె.ఎస్. ప్రసాద్ ఛాయాగ్రహణం చేస్తున్నారు, సంగీత దర్శకులు : విశ్వనాథన్ రామమూర్తి.

* * *

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్‌వారి "పువర్జన్మ" రాజలక్ష్మివారి "బంతిపోట" చిత్రాలు కాయంగా ఆగస్టులో విడుదలవుతాయని తెలుస్తున్నది ఒక చిత్రంలో నాగేశ్వరరావు, మరో చిత్రంలో రామారావు నాయకులు కాగా నేలాళుకు రెండు చిత్రాలూ "రికార్డింగ్" కార్యక్రమంలో పడబోతున్నాయి.

ఫిన్లాండ్‌లో జరుగనున్న ప్రపంచ క్రైస్తవ మహాసభకు ప్రతినిధిగా వెడుతున్న డాక్టర్ హీరమ్‌కు రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో మిత్రులు, బంధువులు వీడ్కోలు చెబుతున్నప్పటి ఫొటో

రేపల్లె వార్తలు

ఇసుకపల్లి చేనేత సహకార సంఘ భవనం

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిచే ప్రారంభోత్సవం

రేపల్లె, జూలై 18— ఆర్థిక, సహకార శాఖామంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి, ఇసుకపల్లి చేనేత సహకార సంఘంవారి నూతన భవనానికి మొన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ డి. రమాకాంతరావు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో మాజీ మంత్రి శ్రీ అవనిగడ్డ భగవంతరావు జండా ప్రతిష్ఠాపన చేశారు. ఇసుకపల్లి సహకార సంఘాధ్యక్షులు శ్రీ కె. వెంకటసుబ్బారావు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

సహకార సంఘాల ఉద్దేశాన్ని గురించి, వాటి వల్ల ప్రజలకుగల ఉపయోగమును గురించి శ్రీయుతులు అక్కల కోటయ్య, వ్రగడ కోటయ్య, అవనిగడ్డ భగవంతరావు గారలు ఉపన్యసించారు.

ఈ సంఘం భవనం ఈ సహకార సంఘం వ్యాపారంలో వచ్చిన లాభాలతో నిర్మించబడ్డది. సభ్యులు తమ స్వయం కృషితో ఇతర కళలు, చేతివనులు, పరిశ్రమలు అభివృద్ధి పరచడానికికూడా తమ భవనాన్ని నిర్మించుకొన్నందుకు సంఘ సభ్యులను మంత్రి అభినందించారు.

ఆర్థిక మంత్రికి సన్మానం

ఆర్థిక మంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి రేపల్లె వచ్చిన సందర్భంలో రేపల్లె పురపాలక సంఘంవారు సన్మానం జరిపారు ఈ సందర్భంలో జరిగిన సభకు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షత వహించారు. పురపాలక సంఘం తరపున కాళ్ళారు ఆర్థిక సహాయం చేస్తున్నారు.

సమర్పించిన సన్మాన పత్రంలో రేపల్లె పట్టణంలో పురపాలక సంఘంవారు నిర్మిస్తున్న గిడ్డంగులకు రెండు లక్షల రూపాయల గ్రాంటు ఇవ్వవలెనని, మంచినీటి పథకానికి, రైతులకు పథకానికి ప్రభుత్వం వారు సహాయం చేయాలని అభ్యర్థించారు మంత్రి తమ సమాధానంలో మునిసిపాలిటీవారు సహకారంచేసే పన్నులలో కొంత భాగం నివ్వవేసినట్లయితే ప్రభుత్వం ఆ విషయం పరిశీలిస్తుందని చెప్పారు.

తాలూకా సహకార సంఘాల కార్యకర్తల మహాసభ

రేపల్లె తాలూకా సహకార సంఘాధ్యక్షుల, కార్యకర్తల మహాసభను మంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి రేపల్లెలో ప్రారంభించారు, స్థానిక కోఆపరేటివ్ యూనియన్ కార్యాలయంలో జరిగింది.

యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ యార్లగడ్డ వెంకటసుబ్బారావు పుష్పమాలతో మంత్రిని సన్మానించారు. సభకు జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు ప్రెసిడెంటు శ్రీ కన్నెగంటి రెడ్డెన్న అధ్యక్షత వహించారు. రేపల్లె కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ నేతి వెంకటరమణ, రేపల్లె కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ వెంకటసుబ్బారావు తాలూకా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ మండలి సుబ్రహ్మణ్యం తదితరులు మంత్రికి సన్మాన పత్రాలు చదివి సమర్పించారు. తనకు జరిగిన సన్మానానికి మంత్రి సమాధానమిస్తూ సహకార రంగంలో ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలు ముందుకు వచ్చాయని. పాత చట్టంలో కొన్ని లోపాలు వున్నవని, అవి పెద్దల సలహాలతో, అనుభవాలతోను సవరించి, కొత్త చట్టాన్ని రూపొందించాలని అన్నారు.

ఎన్ని పథకాలైనా ప్రజలు వికాల దృష్టితో కష్టించి పని చేసినప్పుడే ఫలితం వుంటుందని ఆయన అన్నారు.

భట్టిప్రోలు సమితి ప్రారంభోత్సవం

భట్టిప్రోలు పంచాయతి సమితికి 16 వ తేదీ నాయంత్రం మంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సమితి కార్యాలయంలో జ్యోతిని వెలిగించి సమితి ప్రారంభోత్సవం జరిపారు తర్వాత. స్థానిక దుర్గాకళామందిరంలో జరిగిన సభకు రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆచంట పాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు, భట్టిప్రోలు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ గోవర్ధనగిరి విశ్వేశ్వరరావు, భట్టిప్రోలు పంచాయతి తరపున జనాబ్ కరీం ఆలీ, సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘం తరపున శ్రీ తంగిరాల పార్థసారథిశర్మగారల స్వాగత వచనాలు సమర్పించారు.

భట్టిప్రోలు పంచాయతి సమితి మేరీతూలో ఉత్తమ పంచాయతిగా నిర్ణయింపబడ్డ వల్లికోన పంచాయతి తరపున పంచాయతి అధ్యక్షులు శ్రీ వేజెళ్ల రాజబాబయ్యగారికి సమితి తరపున వెయ్యి రూపాయల చెక్కును ప్రదానం చేశారు. శ్రీ రాజబాబయ్య వందన సమర్పణ చేశారు.

తర్వాత, మంత్రులకు అయిలవరంలో శ్రీ అత్తలూరి రంగారావు, గోపాలరావు గారలు విందు చేశారు.

అమలగల్లులో కమ్యూనిటీ వర్క్‌షాపు

చేతి పనులు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికై ఏర్పాటు

మహబూబ్‌నగర్ జూలై 18— గ్రామీణ కళలు, చేతివనులు, పరిశ్రమలు అభివృద్ధి పరచడానికిగాను, అమలగల్లులో కమ్యూనిటీ వర్క్‌షాపు ఏర్పాటు చేయబడింది.

వ్యవసాయదారుల అవసరాలను తీర్చడానికి, వారికి అనుగుణ్యంగా ఉండే ధరలకు ఈ వర్క్‌షాపులో పనిముట్లు తయారుచేయబడుతాయి

అమలగల్లులో వడ్రంగి సంఘం, దంపుడు బియ్యం సొసైటీ, మానెగూడెం జల ప్రెసింగ్ సొసైటీ, కర్మకారుల సొసైటీ, నేసేచేస్తు సొసైటీ, వారికి బాదీబోర్డువారు, పరిశ్రమల శాఖ వారు ఆర్థిక సహాయం చేస్తున్నారు.

వడంగం, కమ్మరం, చేనేతలలో శిక్షణ పొందడానికి కొందరిని షాద్‌నగర్ పంపారు

బోగడ కళలుపొందియున్న వారికి వరతి సౌకర్యం కలుగజేయబడింది. వారికి సబ్సిడీ వడ్డీపై యంత్ర పరికరాలు సప్లయి చేయబడినవి.

సామూహిక సంపేమ గృహనిర్మాణ నిధి కింద చెర్మోల్డ్. వెనుకబడిన తరగతుల వారికి ఆర్థిక సహాయం కలుగ జేయబడినవి.

మహబూబ్‌నగర్ జిల్లాలో 37 వ్యవసాయ వరవతి సహకార, మూడు గ్రేయిన్ బ్యాంకులు, రెండు ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీలు, 25 కల్లు గీత కార్మికుల సొసైటీలు పనిచేస్తున్నాయి ఇవిగాక జిల్లాలో సహకార పద్ధతిపై చేనేత సహకార సంఘాలు, సిల్క్ వీవర్స్ సొసైటీలు పనిచేస్తున్నవి.

"బస్సు ఛార్జీల హెచ్చింపు తగదు"

భీమవరం తాలూకా ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తి

భీమవరం, జూలై 18— భీమవరం తాలూకా ప్రయాణీకుల సంఘం సభ్యులు ఇటీవల శ్రీ జి. నరసింహమూర్తి గారి అధ్యక్షతన ఇక్కడ సమావేశమై ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థవారు బస్సు రేట్లు పెంచుటకు తలపెట్టిన ప్రతిపాదనను తీవ్రంగా విమర్శిస్తూ, ఆ ప్రతిపాదనను విరమించాలని కోరుతూ తీర్మానం చేశారు.

బస్సులు తిరుగుటలో జరుగుతున్న విలంబనను గురించి వివరించారు. భీమవరం దిపోతు తేలాయించబడిన మేరకు బస్సులకు ముప్పుకి తక్కువ కాకుండా యెప్పుడూ డిపోలోనే పడివుండడం, మిగిలిన బస్సులయినా ఈ వర్షాకాలంలో సరిగా తిరగకపోవడం తరచు ట్రిప్పులు రద్దుకావడంవల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి కర్చించిన, క్రమపద్ధతులలో బస్సులను నడిపించవలసిందిగా అధికారులను కోరతూ తీర్మానించారు. అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోనిమడల తీవ్రపరిణామాలు ఏర్పడగలవని కూడ సభవారు హెచ్చరించారు.

కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ కె. ఏ. దామోదర మీనన్ జూలై 17 వ తేదీన కేరళ రాష్ట్రంలో జరుగబోవు ఢిల్లీ వెళ్ళినట్టు తిరువనంతపురం కేంద్రం వార్త.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ మహాసభ

ఏర్పాటు చేయడానికి పశ్చిమ గోదావరి జిల్లా టీచర్స్ గిల్డ్ నిర్ణయం

నిడదవోలు, జూలై 18—పశ్చిమ గోదావరి జిల్లా టీచర్స్ గిల్డ్ కార్యవర్గ సమావేశం 14 వ తేదీన ఇక్కడ శ్రీ వి. హెచ్. లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది.

మేనేజిమెంట్ క్రింద పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు ప్రతి నెలా సక్రమంగా ఇవ్వడానికి 1962 అక్టోబరు 17 వ తేదీన జారీచేసిన "మెమో" అమలు జరపవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం వార్షిక మహాసభను ఏర్పాటు చేయడానికి తీర్మానించారు

750 మంది విద్యార్థులుగల ఉన్నత పాఠశాలలు, హయ్యర్ సెకండరీ స్కూళ్ళలో ఫిజికల్ డైరెక్టర్‌లను నియమించే విషయం నాయిదా వేయాలనే నిర్ణయాన్ని పునఃపరిశీలించ వలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు హయ్యర్ గ్రేడ్ వి. ఇ. టి. లకు నిర్ణయించిన స్కేల్ వెంటనే అమలు పరచవలసిందిగా కోరారు.

చేతివనుల ఉపాధ్యాయుల కొత్త జీతం స్కేళ్ళుకూడా వెంటనే అమలుపరచాలని అభ్యర్థించారు.

కొత్తగా నియమించబడిన వి. ఇ. టి. అసిస్టెంట్లకు, మూడు లేదా నలుగేళ్లనాడు నియమించబడిన వి. ఇ. టి. అసిస్టెంట్ల జీతాలలోని తారతమ్యాలు తొలగించవలసిందిగా జిల్లా పరిషత్‌ను అభ్యర్థిస్తూ తీర్మానించారు.

వి. ఇ. టి. అసిస్టెంట్స్ స్కేల్‌లో నియమించబడిన మొదటి గ్రేడ్ పండితులకుకూడా మూడు అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

అన్నివర్గాల ఉపాధ్యాయులకు పదవీవిరమణ వయస్సు 58 ఏండ్లకు పెంచవలసిందిగా అభ్యర్థించారు.

తుంగభద్ర కాల్వక్రింద రాయచూర్ జిల్లాలో రెండులక్షల ఎకరాలు సాగు

పైనూరు, జూలై 18— తుంగభద్ర ఎడమ కాల్వక్రింద రాయచూర్ జిల్లాలో రెండు లక్షల 12 వేల ఎకరాలు సాగుఖరీకి వచ్చినట్టు రాయచూర్ జిల్లా కలెక్టర్ విలేకరులతో చెప్పారు.

కాకినాడ రోటరీ క్లబ్ సమావేశం

నూతన అధ్యక్షుడి పదవీ స్వీకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జూలై 18 — స్థానిక కాకినాడ రోటరీ క్లబ్ సమావేశం 2 వ తేదీన జరిగింది. డాక్టర్ కె. రామచంద్రరావు నూతన అధ్యక్షుడుగా పదవీ స్వీకారంచేశారు. రంగరాయ వైద్య కళాశాల గ్రంథపాలకుడు రంగరాయ రామచంద్రరావు ప్రభావతి డాక్టర్ వి. రయ్యారు

డాక్టర్ వి. రామచంద్రరావు మాట్లాడుతూ క్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ వి. వి. ఎస్. రాజు సేవలను కొనియాడారు. శ్రీ కె. సుబ్బరాజు నివేదిక సమర్పించారు. స్థానిక ఉన్నత పాఠశాలకు వెంచప అయిదుగురు పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చినట్లు వివేదికలో తెలియజేశారు. ముగ్గురికి సాలీనా 65 రూపాయల వంతున ఇవ్వడానికి సాలీనా 90 రూపాయల వంతున యివ్వబడినవని పేర్కొన్నారు.

వ్యక్తిగత వినోదకర్తృంచే విరాళం ఇవ్వబడిన రోలింగ్ బ్యాడు వసతాన్ని డాక్టర్ వి. రామకృష్ణ రావు శ్రీ వి. ఆర్. ఖాన్‌కు బహుకరించారు. ఆంధ్రసాలెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ వి. హెచ్. ఎన్. బి. శర్మ కొత్త కార్యవర్గాన్ని పరిచయం చేశారు. ఈ ఉత్సవానికి కలెక్టర్ డాక్టర్ రాం. కె. వేపా శ్రీమతి కుంద్రవేపా ప్రభృతులు హాజరయ్యారు. శ్రీ శర్మ వందన సమర్పణ చేశారు

పశ్చిమ గోదావరి శాంతి మహాసభ

నిడదవోలులో ఆగస్టు 6 వ తేదీనుంచి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, జూలై 18— స్థానిక శాంతి సంఘం సమావేశం 12వ తేదీన ఇక్కడ శ్రీ బి. ఆంజనేయరాజు అధ్యక్షతన జరిగింది. జిల్లా శాంతి మహాసభ ఆగస్టు 6వ తేదీన ఇక్కడ జరపడానికి తీర్మానించారు.

దేశప్రయోజనాల దృష్ట్యా "వాయిస్ ఆఫ్ అమెరికా" కార్యక్రమాలను భారత దేశం నుంచి ప్రసారం చేయడానికి అనుమతించవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేశారు.

ఆకాశవాణి

శనివారం, జూలై 20

(శక 1885 ఆషాఢ 29)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు. 6-40 అంగ్లమున వార్తలు. 6-45 భక్తిరంజని : శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6-56 సూక్తి ముక్తావళి. 7-00 తెలుగులో వార్తలు. 7-15 వేద విశేషం. 7-20 సంగీత కళిక. 7-30 వాద్య బృందం. 8-00 అంగ్లమున వార్తలు. 8-15 దేశభక్తి గేయాలు, 8-30 టి. నాగమ్మ. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే). 1-00 రేడియో కళాశాల. 1-30 భారత దేశము: చైనా భూతం దూసకం. 1-50 తెలుగులో వార్తలు. 2-00 బొమ్మరిల్లు: పిల్లల కార్యక్రమం. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 దేశరక్షణ మన కర్తవ్యం ప్రవచనం. 7-45 అభిజ్ఞుల అభిప్రాయం. 8-00 సంగీతం. 8-15 ఉభయ భాషలలోని-శ్రోతల ఉత్తరాలకు జవాబులు. 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుంచి రిలే). 8-40 లలిత సంగీతం. 8-55 నేటి విశేషాలు. 9-00 అంగ్లమున వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం: టి. కె. రాధాకృష్ణన్ వేణువు (ఢిల్లీ నుంచి రిలే). 11-00 అంగ్లమున వార్తలు. 11-05 వాతావరణ సూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

495.4 మీ (749 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్. కార్యక్రమ వివరణ. 6-45 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే). 6-55 సూక్తి ముక్తావళి. 7-00 తెలుగులో వార్తలు. 7-15 ప్రముఖ శాస్త్రం. 7-20 సంగీత కళిక (విజయవాడ నుంచి రిలే) 7-30 బృందగానం. 8-00 అంగ్లమున వార్తలు. 8-15 విజయవాడవలె. సా॥ 12-30 కార్మికుల కార్యక్రమం. 1.00 రేడియో కళాశాల (విజయవాడ నుంచి రిలే). 1-30 లలిత సంగీతం: వి. వసంత. వి. సరళ. 1-50 తెలుగులో వార్తలు. 2-00 హైదరాబాద్ బి వలె. 3-30 బాలానందం: పిల్లల కార్యక్రమం. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు. 7-30 హైదరాబాద్ బి వలె. 7-45 అభిజ్ఞుల అభిప్రాయం. 8-15 పోలోమాగ్జీన్ : ప్రసంగం శ్రీ టి. పాత్రుని సంగీతం. 8-30 రేడియో న్యూస్ రీల్, వార్తలు. 8-40 విశాఖ సంగీతం. 8-45 పరిషన్మత్రం సమాప్తి.

8-55 నేటి విశేషాలు. 9-00 అంగ్లమున వార్తలు. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం. 11-00 అంగ్లమున వార్తలు, 11-5 వాతావరణ సూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

90.12 మీ (4,990 కిలో సై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 8-00 హైదరాబాద్ ఎ వలె. మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె. సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 ప్రసంగం (విజయవాడ నుంచి రిలే) 7-45 హైదరాబాద్ ఎ వలె. 8-00 రాగలక్షణం పద నారాయణి. 9-30 హైదరాబాద్ ఎ వలె 11-05 వాతావరణ సూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (721 కిలో సై)

ఉ॥ 6-

1963 జులై 19 శుక్రవారం
శ్రీశోభకృత్తునామ సంవత్సర
ఆషాఢ బహుళ త్రయోదశి
త్రయోదశి ఉ॥ 6 62
చతుర్దశి తె॥ 3-57
ఆర్ద్ర రా॥ 1-56
వర్జ్యం: ఉ॥ 11-11నుంచి 12-42వరకు
జులై 20 శనివారం
నిశ్శుభకృత్తునామ సంవత్సర
మిత్ర ఆర్యాపాస్య
ఇక్కడ ప్రకటించిన 2-12 -57

పెదుపు ... చలు ... ప్రభుత్వ చర్య

... రాదట వాదం ... యాలు నిజ ... చినా మన అ ... దెబ్బ ఎందుకు ... నోవియెట్ యూని ... మనకు చివరి ... గామా ... శాస్త్రజ్ఞ ... అది

న్యూఢిల్లీ, జులై 18— ... సులభంగా ... చేసినట్టు భారత ... ప్రభుత్వం నిన్న ... విషయంలో నిర్ణయించిన ... ఇవి మాత్రమే చేయవని ప్రకటించారు

ఇంటి అద్దె - అలవెన్సు తదితర అలవెన్సులు బోనసులు కమిషన్‌లు బహుమతులు మొదలైనవి ఈ ప్రకటిత వేతనంలోకి రావు

యజమాని తన ఉద్యోగులకు నెలకు 125 రూపాయలు లేదా అంతకంటె యెక్కువ వేతనాన్ని చెల్లించి నప్పుడు నిర్బంధ పొదుపు డిపాజిట్లు యజమాని నుంచి వసూలు చేస్తాడు

సంవత్సరాంతంలో వడ్డీచెల్లింపు

ఉద్యోగులనుంచి వసూలు చేసిన డిపాజిట్లు మొత్తాన్ని సంవత్సరాంతంలో వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాడు.

ఉద్యోగి నిర్బంధ పొదుపు ఎక్కౌంట్లను ప్రారంభించడానికి దరఖాస్తుపారం పై ఉద్యోగి సంతకం చేయడంలో యజమాని బాధ్యత వహించవలసి వున్నది

దరఖాస్తులు పెట్టిన కొంత మంది ఉద్యోగుల విషయంలో యజమాని వారందరిపేర ఎక్కౌంటు ప్రారంభించవలసిందిగా ఒకే దరఖాస్తును అధికారులకు పంపవచ్చును

ఉద్యోగుల ఎక్కౌంట్లు ప్రారంభించబడిన తర్వాత తమ డిపాజిట్లు సంవత్సరం వరకు పూర్తిగా కట్టిన తర్వాత వాటిని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ యజమానిద్వారా ఏ సమయంలోనైనా దరఖాస్తు పంపుకొనడానికి ఉద్యోగులకు అనుమతి ఇవ్వాలి ఈ విషయంలో యజమాని తోడ్పాటు చేసుకొనరాదు.

నిర్బంధ పొదుపు పథకంలో రూపొందించిన నూటికి వరకొండు వంతుల వరకు మినహాయింత పద్ధతిన్న బందరను అనుసరించడానికి వేతనంద్వారా సాలీనా ఆదాయాన్ని నిర్ణయించడానికి ఆహార ధాన్యాల సౌకర్యాల విషయంలో ఏర్పాటు చేసిన అలవెన్సులు లేదా కడుపుభత్యం (జీవన వ్యయం ప్రాతిపదికపై) క్రిందటి ఆర్థిక సంవత్సరంలో గాని లేక ఈ ఆర్థిక సంవత్సరంలోగాని నేకరించిన అంతరాలను ప్రాతిపదికగా తీసుకొనవచ్చును ఏళ్ళదిలో నికరా దాయం ప్రాతిపదికపై యజమానులే వరిస్థితిని పునఃపరిశీలించవలసి వుంటుంది

ఒకవేళ పొరపాటుగా మినహాయింపులేమైన జరిగిన పక్షంలో సంవత్సరం ముగిసే మునుపలో నిర్బంధ పొదుపు డిపాజిట్లకు సంబంధించిన మొత్తాలను ఉద్యోగులనుంచి పూర్తిగా వసూలు చేయాలి

ప్రభుత్వ రంగం సంస్థలు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో గల సంస్థలు తమ ఉద్యోగులనుంచి వసూలు చేసే డిపాజిట్‌లను ఒకే అక్కౌంటులో చేర్చి ప్రభుత్వానుమతి పొందిన కార్యాలయంలో మొత్తంగా చెల్లించాలి.

ఇదేరీతిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన విస్తృతమైన శాఖలు (ఒకే సెక్షన్‌లో వెయ్యిమందికిపైగా ఉద్యోగులు వుండాలి) అక్కౌంట్లను వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకొనడానికి అనుమతించాలి.

ఈ మార్పులు వెంటనే అమలులోకి రాగలవని కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ ప్రకటించింది

నడుగై, జులై 18— మొన్న రాత్రి విల్లిపురంలో గాలివాన సంభవించిన ఫలితంగా అక్కడకు సమీపంలోగల పూరిల్లు సినిమా హాలు పైకప్పు లేచిపోయి హాలు ధ్వంసమైనదని తెలియవచ్చింది

హాలులోవున్న 200 మంది బయటకు పరుగెత్తినప్పటికి లోపల చిక్కుకొనివున్న కొద్దిమంది స్వల్పంగా గాయపడ్డారు.



ఇసుకపల్లి చేనేత సహకార సంఘ భవనానికి ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో. శ్రీ అక్కల కోటయ్యగారిని కూడా ఫొటోలో చూడవచ్చు

గ్రామాలలో గిడ్డంగులు

సహకార సంఘాల ద్వారా నిర్మాణానికి ప్రభుత్వం తోడ్పాటు లభించగలదని

కర్నూలు సభలో వ్యవసాయ మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కర్నూలు, జులై 18—

గ్రామాలలో కూడా సహకార సంస్థల ద్వారా గిడ్డంగులను నిర్మించుకొనే పక్షంలో ప్రభుత్వం అందుకు ఋణ మిస్తుందని మొన్న ఇక్కడ జరిగిన గిడ్డంగి భవన ప్రారంభోత్సవం సభకు అధ్యక్షత వహిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ బలరామరెడ్డి తెలియజేశారు

ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల సంస్థ నిర్మించిన ఈ గిడ్డంగి భవనానికి రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు

ఈ గిడ్డంగి నిర్మాణానికి సుమారు లక్ష రూపాయలు ఖర్చయింది దీనిలో వెయ్యి టన్నుల ధాన్యాన్ని నిలువచేయవచ్చు

ప్రారంభంలో మేనేజింగు డైరెక్టర్ స్వాగతం చెప్పారు

రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ, గిడ్డంగుల ప్రాధాన్యతను రైతులు గుర్తించాలనీ, ముఖ్యంగా ఆహార ధాన్యాలు చెడిపోకుండా చూడడానికి, గిడ్డంగులలో నిలువచేసిన ధాన్యపు రసీదుల ద్వారా బాకట్టుపై బ్యాంకుల నుంచి సరసమైన వడ్డీలపై ఆర్థిక సహాయం చేయడానికి వీటి ఏర్పాటు చేస్తున్నట్టు అయితే ఈ గిడ్డంగులలో ఎక్కువగా రైతులకు ప్రాధాన్యత యివ్వబడునని, ఇందులో ప్రభుత్వం తోడ్పాటు కలిగించుకోదని చెప్పారు.

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ బలరామరెడ్డి ఉపన్యసిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో పట్టణాలలో దాదాపు 20 వరకు రాష్ట్రగిడ్డంగులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేశారు.

అన్ని గిడ్డంగులు పది సంవత్సరాలలో పూర్తి కావచ్చునని, అయితే తాలూకాలలో, గ్రామాలలోకూడా సహకార సంస్థలద్వారా గిడ్డంగులను నిర్మించుకొనవచ్చునని అదుకు ఎత్తుత్వం ఋణాలద్వారా సహాయం చేస్తుందని అన్నారు

రైతులు గిడ్డంగులను ఉపయోగించుకోవడంలేదని ఈ గిడ్డంగులు పల్లెలకు దూరంగా ఎన్నడో పట్టణాలలో వుండడంవల్ల రవాణాసౌకర్యాలులేక బాడుగ ఖర్చు తిరిగి మార్కెట్టులో అమ్మకానికి వెళ్లి వస్తుంటే రవాణా ఖర్చులకలని ఖర్చులు ఎక్కువ అవడంవల్ల 1958 లోనే ప్రారంభించిన నప్పటికి ప్రభుత్వానికి దాదాపు 135 లక్షల నష్టం వచ్చిందనీ, ప్రస్తుతం రైతులు 35 శాతం ఉపయోగించుకొంటున్నారనీ, ఆయన వివరించారు.

శీతల గిడ్డంగి నిర్మాణాన్ని గురించి మాట్లాడుతూ, కూరగాయలు, ద్రాక్ష వంటి తదితర నూనెలను నిలువ చేయడానికి హైద్రాబాదులో వెయ్యి టన్నుల నిలవ చేయడానికి వీలుగా దాదాపు 14 లక్షల వ్యయంతో ఒక కేంద్ర గిడ్డంగిని నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ప్రైవేటు వ్యాపారస్తులు గిడ్డంగులను ఏర్పాటు చేసుకొనే పక్షంలో ప్రభుత్వం ఋణాలు ఇస్తుందనీ, గిడ్డంగుల నిర్మాణానికి ఐదు ఎకరాల భూమి వుండాలనీ ఆయన అన్నారు.

శ్రీ ఎ. భాస్కరరెడ్డి వందన సమర్పణ చేశారు.

శ్రీ జె. వి. నరసింగరావు విజయవాడ కార్యక్రమం

హైదరాబాద్, జులై 18 — ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు 19 వ తేదీన ఇక్కడ నుంచి బయలుదేరి విజయవాడ వెడతారు. 21 వ తేదీన విజయవాడ పవర్ సేషన్, తాడేపల్లి సబ్‌స్టేషన్ తనిఖీ చేస్తారు. ఆంధ్ర సిమెంటు కంపెనీ చూస్తారు. 21 వ తేదీన వుయ్యూరు, జంక్షన్, గుడివాడలలో గల సబ్‌స్టేషన్‌లు తనిఖీ చేస్తారు

అదే రోజు మధ్యాహ్నం గుణదలలోని టి ఆర్. ఇ. ఎం ఆర్. టి. సోర్స్ తనిఖీ చేస్తారు. రాత్రి బయలుదేరి హైదరాబాద్ అవినె గుండలు వెడతారు

ప్రజాశక్తి ప్రచార కార్యక్రమం అమలు

అధ్యయన బృందం సభ్యుల విజయవాడ రాక

విజయవాడ జులై 18—పంచవర్ష ప్రణాళికలద్వారా సాధించిన అభివృద్ధిని గురించి ప్రజలలో కొనసాగిస్తున్న ప్రచారపు ప్రభావాన్ని పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన అధ్యయన బృంద సభ్యులు శ్రీయుతులు ఎస్ ఎం తోషి, విద్యాలంకార్ నేదిక్కడ అధికారులు, అనధికారుల వద్దనుంచి అభిప్రాయాలను సేకరించారు

ప్రచార సాహిత్యం తగినంతగా లభ్యం కావడంలేదనీ, మరింత కరవిగా కరవ తాలు మున్నగునవి ప్రచురించి సరఫరా చేయాలనీ పలువురు సూచించారు.

కమ్యూనిటి రేడియోలను ఒక నిర్ణీత కాలంలో మాత్రమే వినియోగించడానికి అనుమతిస్తున్నారనీ, దాని వల్ల అతిముఖ్యమైన రేడియో కార్యక్రమాలను గ్రామాలలోని ప్రజలు వినడానికి అవకాశం లేకుండా పోతున్నదనీ కాగా కాలపరిమితిని హెచ్చించాలని సూచించారు

శ్రీ కాకాని వెంకటరత్నం (ఎం ఎల్.ఎ) గన్నవరం సమితి అధ్యక్షులు శ్రీ సి ఎల్. రాయుడు, పీరవల్లి సమితి అధ్యక్షులు శ్రీ ఎ వి కె రావు బ్రహ్మం, మోటూరు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ మంటా కృష్ణమూర్తి ప్రభృతులు అధ్యయన బృందం సభ్యులను కలుసుకొని తమ సూచనలను అందజేశారు

ఈ బృందం సభ్యులు ఇక్కడ నుంచి అమ్మం వెడతారు.

దేశంలో సహకారోద్యమం గత ఏడేండ్ల సంవత్సరాలలో విశేషంగా అభివృద్ధిని సాధించినదని కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా జులై 17 వ తేదీన తిరువేండ్రంలో తెలిపారు.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 18—

వెండి 1 కి॥ గ్రా॥	226-00
„ 10 గ్రా॥	2 30

ధాన్యం

కొత్తవి	27-00
అక్కుళ్ళు బియ్యం 100 కి. జిలు॥	57-5

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	200-00
పాతవి	230-00
రాజమండ్రిలో కొత్తవి	180-00
పాతవి	200-00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	180 00
వందువి	200-00
పాలకొల్లులో కొత్తవి	185-00
పాతవి	212-00

బొంబాయి మార్కెట్

అముదం	161 62
వేరుశనగ	238-75
అవిసె గింజలు	88-50
పత్తి గింజలు	194-00

ఒరిస్సాలో కొందరు కాంగ్రెస్ వాదుల వైఖరి నిరసన

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ తీర్మానం

కటక్, జులై 18— ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వాలకు, పార్టీకి అప్రతిష్ట తీసుకువచ్చే ప్రతిఘటనలు గావించడానికి కొందరు కాంగ్రెస్ వాదులు (ఒరిస్సా) చేస్తున్న ప్రయత్నాలకు విచారం వెలిబుచ్చుతూ తీర్మానించారు ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ తీసుకొన్న చర్యలను అమోదించారు

నాలుగున్నర గంటలపాటు జరిగిన సమావేశానంతరం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజయకుమార్ పాణిగ్రహి విలేకరులకు వివరిస్తూ ఒరిస్సాలో కాంగ్రెస్ సంస్థకు అపకీర్తి తెచ్చే కొన్ని ప్రకటనలు పత్రికలలో వెలువడినవని చెప్పారు అందుచే పరిస్థితి వివరించడానికి గాను ముఖ్యమంత్రి గత 28 వ తేదీన పత్రికా గోష్ఠి ఏర్పాటుచేయవలసి వచ్చిందని శ్రీ పాణి చెప్పారు ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ పత్రికా గోష్ఠిలో చేసిన ప్రకటనలను కార్యవర్గం అమోదించినదని చెప్పారు

పిగాబుద్దీన్ వ్యవహారాల సంరక్షణలో స్పెషల్ పోలీస్ పిబ్బంది గత నెలలో ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయంపై దాడి జరిపారని, అసత్య వార్తను విశేష ప్రచారంగల కొన్ని ఒరిస్సా జాతీయ దినపత్రికలు ప్రచురించడం దురదృష్టకరమని శ్రీ పాణి చెప్పారు. అది వల్ల అబద్ధమని శ్రీ పాణి వివరించారు.

పంజాబ్ పి. సి. సి. కి శ్రీ సంజీవయ్య ఆదేశం

న్యూ ఢిల్లీ, జులై 18— పి. సి. సి కొందరు కాంగ్రెస్ కార్యకర్తలను సస్పెండ్ చేసిన ఉత్తర్వును విలువుదల చేస్తూ ఏ. ఐ. సి సి ఇచ్చిన ఆదేశాన్ని సవాలు చేస్తూ పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి జులై 15 వ తేదీన ఆమోదించిన తీర్మానంపై ఆవాటి సమావేశం పూర్తి వివరాలను పంపవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నంజీవయ్య పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని కోరారు.

సస్థ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలపై ఏ విధమైన చర్య తీసుకొనరాదన్న తన నిబంధనల సమీక్షించి ఈ కాంగ్రెస్ కార్యకర్తలను సస్పెండ్ చేస్తూ పి. సి సి. చేసిన ఉత్తర్వును ఎ. ఐ. సి. సి రద్దు చేసింది.

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఈ నెల ప్రారంభంలో ఒక సర్క్యులర్ జారీ చేస్తూ ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ పి పాల్గొనలేకుండా పి సి.సి. కాని, దాని కింది కాంగ్రెస్ కమిటీకాని క్రమశిక్షణ చర్య తీసుకుంటే అది చెల్లనేరదని తెలియజేసింది.

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, పసెస్సర్ ఉత్తర్వులను రద్దు చేస్తూ ఎ. ఐ. సి. సి. ఉచ్చిన ఆదేశం చెల్లనేరదని చెబుతూ ఈ వివరాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చించి పలువిందిగా కాంగ్రెస్ అధ్యక్షుని కోరింది.

కోసీ నదికి తిరిగి వరద

పిర్మల్ (ఉత్తర బీహార్), జులై 18— ఈ వారాంతంలో తగ్గుముఖం పట్టిన కోసీ నది నీటిమట్టం తిరిగి పెరుగుతున్నది.

దీని ఫలితంగా సహర్సా, దర్భంగా జిల్లాలలోని పెక్కు పల్లపు ప్రాంతాలు జలమయమైనవి.

కోసీ నది ఒడ్డున సుమారు 101 గ్రామాలలో కనిపిస్తున్న 8,160 ఇళ్లు బాగుకు ఇంత వరకు పునరావాస సౌకర్యాలు కల్పించారు.

వాణిజ్య మండలులు తమ సంస్థల పేరులో "పరిశమల" అన్న పదాన్ని కూడా చేర్చాలని సుబ్రహ్మణ్యం ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి సూచించారు.

మత్స్య పరిశ్రమాభివృద్ధి

50 లక్షల పెట్టుబడితో విశాఖపట్నంలో

కార్పొరేషన్ స్థాపనకు ప్రభుత్వం యోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జులై 18—

సముద్రతీర ప్రాంతాలలోని రాష్ట్రాల మత్స్య సంపదను మరింత లాభసాటిగా వినియోగించుకొనడం విషయంలో విదేశాల సహకారాన్ని స్వీకరించు సందర్భాలలో ఆంధ్రప్రదేశ్‌ను చిన్నచూపు చూడరాదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించింది.

దేశంలోని మత్స్య సంపదను వినియోగించుకొనడం విషయంలో తమ సహకారాన్ని అందజేయగలమని ఇటీవల కొన్ని యూరోపియన్ దేశాలు తమ సంసిద్ధతను వ్యక్తపరచినవి. ఆధునిక పద్ధతులద్వారా సముద్ర గర్భంలో చేపలను పట్టడానికి ఈ దేశాలు తమ సహకారాన్ని యివ్వగలమని తెలియజేశాయి.

ఆంధ్రప్రదేశ్‌కు 600 మైళ్ళ తీరం వున్నదనీ, అమూల్యమైన మత్స్య సంపద వున్నదనీ దీనిని వ్యాపారం చేసుకొన్న పక్షంలో ఎంతో విదేశీ మారక ద్రవ్యం సంపాదించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం వివరించింది

దేశంలో లభ్యమయ్యే మత్స్య సంపదను మరింతగా వినియోగించుకొనడానికి నార్వే ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకొనడం జరిగినదనీ, నార్వే సహకారంతో కోనసీమ రాజమండ్రి ప్రాంతాలలో మత్స్య పరిశ్రమను అభివృద్ధి పరచాలని తొలుత నిర్ణయించారనీ, అయితే తదుపరి కేరళకు మార్చారనీ కూడ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకు వచ్చింది

నార్వే ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న సహాయాన్ని మరింతగా పెంచగలనని తెలిపినది అయితే కేరళకు సమీపంలో గల తీర ప్రాంతాలలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ఈ సహాయాన్ని వినియోగించుకొనాలని నార్వే సూచించింది ఈ సూచనను ఆమోదించిన పక్షంలో మద్రాసు, మహారాష్ట్రా మైసూరు రాష్ట్రాలు విడచి ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశ్రమాభివృద్ధి ప్రసక్తి రాగలదు

అయితే ఈ విషయాన్నికూడా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర దృష్టికి తీసుకువచ్చింది

తూర్పు తీరప్రాంత సముద్ర గర్భంలోని చేపలను పట్టడానికి విశాఖపట్నం లో మత్స్య వాణిజ్య సంస్థను స్థాపించిన పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది

ఈ వాణిజ్య సంస్థను రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యాన నెలకొల్పాలని తొలుత రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినది. అయితే రాజమండ్రికి చెందిన కొందరు వ్యక్తులు ఈ సంస్థను స్థాపించడంలో ముందు వరవడి దృష్ట్యా సమస్యను తిరిగి పరిశీలిస్తున్నారు.

మత్స్య వాణిజ్య సంస్థను నెలకొల్పడానికి 50 లక్షల రూపాయలు పెట్టుబడి అవసరం. యంత్రాలు పడవలు, అధునాతన కోనుగోలు చేయడానికి ఈ మొత్తంలో 20 లక్షలు రూపాయల విదేశీ మారకద్రవ్యం రూపంలో కేటాయించాలి

అయితే ఈ పెట్టుబడిని ప్రథమ పంచవత్సరంలోనే తిరిగి రాబట్టవచ్చు మరి ఈ సందర్భంలో ప్రభుత్వం మరొక బృహత్ సంకల్పాన్ని కూడా రూపొందించినది ఈ పథకం క్రింద మత్స్య పారిశ్రామికులనుంచి లక్ష రూపాయలు సంస్థ ప్రభుత్వం అయిదు లక్షల రూపాయల వాటా ధనాన్ని సమకూర్చడం జరుగుతుంది మిగిలిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం, అప్పుగను పట్టిదీనను యివ్వవలసివుంటుంది ప్రస్తుతం ఈ ఎత్తుకాన్ని కేంద్రం ఎదిరిస్తున్నట్టు

శ్రీ లక్ష్మీనరసయ్య

హైదరాబాద్ జులై 17— పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం ఎస్ లక్ష్మీనరసయ్య 20వ తేదీన అల్వాల్‌లో బయలుదేరి మహబూబ్‌నగర్ వెడతారు 21వ తేదీన సూర్యలక్ష్మి కాటన్‌మిల్స్ లిమిటెడ్ శంకుస్థాపనోత్సవంలో పాల్గొని రాత్రికి రాజధానికి తిరిగి వస్తారు

స్వదేశీ పరిశ్రమల శాఖ డైరెక్టరు కార్యాలయాన్ని తమ కాలేజి భవనం నుంచి మార్చివేయడానికి నిర్ణయించిన పలితంగా ఆ ఆఫీసు రికార్డులను తరలిస్తుండగా అర్థు తగిలినందుకు ఉండవేండ్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలకు చెందిన 20 మంది విద్యార్థులను జులై 17 వ తేదీన పోలీసులు కన్డడీలోకి తీసుకున్నారు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA.
Editor Naria Venkateswararao.

పరీక్షిత ప్రకటనలు

కావలెను

ఆంధ్ర యూనివర్సిటి
[illegible] యూనివర్సిటి కళాశాల [illegible] రు 100-80-800/ [illegible] ఒక రీడర్ ఉద్యోగ [illegible] ఎత్రంలో 6-8-63 వ తేదీ [illegible] కోరబడుచున్నవి.

(I) ఈ యూనివర్సిటి లేదా ఏ భారత యూనివర్సిటిలోనైనా స్టాటిస్టిక్స్‌లో ప్రథమ లేదా ఉన్నతశ్రేణిలో ద్వితీయ తరగతి [illegible] లేదా దానికి సమానమైన విదేశ యూనివర్సిటి డిగ్రీ.

(II) అర్హతగల ప్రమాణంలో ఒక పరిశోధన డిగ్రీ లేదా ఉన్నత ప్రమాణిక గ్రంథ రచనం.

(III) లోక్ గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు కోరింపబడ్డ కనీసం అయిదేండ్ల అనుభవం మరియు ఎ కోరపరి కొంత పారిశ్రమికత.

జీతాన్ని స్కేలు మరియు ఇతర వివరాలు [illegible] రిజిస్ట్రార్, ఆంధ్ర యూనివర్సిటి, వాల్తేరు [illegible] జీతాన్ని తెలియరి.

ఏజంట్లు కావలెను

తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో మా "ఆంధ్రజ్యోతి" దిన పత్రికకు తమ స్వంత కార్యాలయపై ప్రచురణలకు ఏజంట్లు కావలెను.

సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రజ్యోతి"

ఆంధ్రప్రదేశ్ హైవేస్ డిపార్ట్‌మెంట్

చిట్ టెండర్ నోటీసు

నెం. 31, తి॥ 8-7-63

13-8-63 వ తేదీ మంగళవారం సాయంకాలం 3-30 గంటలవరకు సూపరింటెండింగ్ ఇంజినీర్ హైవేస్ ఏలూరువారి ఆఫీసులో ఈ దిగువ నుదహరింపబడిన పనికి [illegible] టెండర్లు ఆహ్వానించడమైనది. ఆ రోజు సాయంకాలమునే 3.45 గంటలకు టెండర్లు తెరువబడును

టెండరు షెడ్యూల్సు తి॥ 1-8-63 నుండి 12-8-63 వరకు ఆఫీసు పనివేళలు సమయములో ఈ క్రింద నుదహరింపబడిన టెండరు ఫారము ఆ డివిజనల్ ఇంజినీరు చేత [illegible] అదర్ రెమిటెన్సుతో ప్రైజరీ చలానాతో దరఖాస్తు పెట్టినవారలకు ఇవ్వబడును

ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు. లమ్సమ్ పద్ధతిమీద కాంట్రాక్టు నిర్ణయింపబడును.

ఏ టెండరైనను కారణము తెలుపకయే నిరాకరింపబడవచ్చును.

నెం.	పని పేరు	ఇంజినీరు వారు	టెండరు షెడ్యూలు ఖరీదు	ప్రదేశము దరావతు సొమ్ము	పని పూర్తి చేయు కాలము
	కోదేరు-వల్లభర్ల రోడ్డు మైలు 24/3 లో వంతెన నిర్మించుట	డివిజనల్ ఇంజినీరు, హైవేస్, ఏలూరు.	రూ. 30-60	రూ. 7,000	12 నెలలు

(సం) ఎ. ఆర్. సత్యనారాయణరావు,
సూపరింటెండింగ్ ఇంజినీర్, ఏలూరు.